# నేటిధాత్రి

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

వరంగల్ శనివారం 28-08-2021 సంపుటి : 17 సంచిక : 124 పేజీలు : 10 రూ॥ 5.00


## 24 గంటల్లో 339 కొత్త కేసులు




హైదరాబాద్,నేటిధాత్రి: తెలంగాణలో గడిచిన 24 గంటల్లో 80,568 కరోనా పరీక్షలు నిర్వహించగా.. 339 కొత్త కేసులు నమోద య్యాయి. దీంతో రాష్ట్రంలో ఇప్పటివరకు నమో దైన పాజిటివ్ కేసులు 6,56,794కు చేరింది. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బులెటిన్ విడుదల చేసింది. 24 గంటల వ్యవధిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో ఇప్పటివరకు రాష్ట్రంలో మృతి చెందిన వారి సంఖ్య 3,867కి చేరింది. ఒక్కరోజు వ్యవధిలో 417 మంది కోలుకోవడం ద్వారా రాష్ట్రంలో కోలుకున్న వారి సంఖ్య 6,46,761కి చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 6,166 యాక్టివ్ కేసులున్నట్లు ఆరోగ్య శాఖ తెలిపింది.

## పాదయాత్రకు లభించని అనుమతి

### పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేసుకున్న పార్టీ



2లో..

హైదరాబాద్,నేటిధాత్రి: బీజేపీ నేత బండి సంజయ్ పాదయాత్రకు ఇంకా పోలీసుల అనుమతి లభించలేదు. సంజయ్ పాదయాత్రకు అనుమతి కోరుతూ గత వారం డీజీపీ మహేందర్‌రెడ్డిని కలిసి బీజేపీ బృందం లేఖ అందజేసింది. ఇప్పటివరకు పాదయాత్రకు పోలీసుల అనుమతి రాలేదని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు నేటి పాదయాత్ర కోసం కమలం పార్టీ భారీ ఏర్పాట్లు చేసుకుంది. శనివారం నుంచి బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రను ప్రారంభిస్తారు. రేపు ఉదయం చార్మినార్ భాగ్యలక్ష్మీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ఉదయం 9.30 గంటలకు బండి సంజయ్ పాదయాత్ర



# వివక్షకు సమాజమే కారణం

### చివరి రక్తపుబోట్టు వరకు దళితుల కోసం పోరాటం

- దళితుల అభున్నతికి సమాజం కదిలి రావాలి
- దళిత సమగ్రాభివృద్ధి పట్టుదలతో సాధిస్తాం
- ఆకలిచావులు చూసిన రాష్ట్రం నేడు అన్నపూర్ణగా
- సబాల్ట్రన్ స్టడీస్ సెంటర్ ఏర్పాటు చేసి దళితుల సామాజిక, ఆర్థిక స్థితిగతుల పట్ల అధ్యయనం చేశాం
- యావత్ రాష్ట్రానికి హుజురాబాద్ ట్రైనింగ్ గ్రౌండ్
- ప్రాజెక్టు అమలుతీరుపై అధికారులకు సీఎం పలు సూచనలు
- తెలంగాణ దళితబంధు అమలుతీరుపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో సీఎం కేసీఆర్

హైదరాబాద్,నేటిధాత్రి: ప్రాణత్యాగానికి సిద్ధపడి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విధంగానే దళితబంధు విజయవంతం కోసం కూడా అంతే గట్టిగా పట్టుబడతానని, "నా చివరి రక్తపుబొట్టు దాకా దళితుల సమగ్రాభివృద్ధి కోసం పోరాడుతా"నని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ప్రకటించారు. దళితజాతి పేదరికంలో మగ్గిపోతూ సామాజిక వివక్షకు గురవడానికి సభ్య సమాజమే కారణమని, ఎన్నట నుంచి ఎవరు పెట్టింద్రోగాని ఇది దుర్మార్గమైన ఆచారమని, ఇప్పటికైనా దళితుల పట్ల అనుసరిస్తున్న దురాచారాన్ని కట్టడి చేసి దళితుల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి తెలంగాణ సమాజమంతా కదిలిరావాలని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు పిలుపునిచ్చా రు. పట్టుబడితే సాధించలేనిది ఏమీ లేదని సీఎం మరోమారు పునరుద్ఘాటించారు. పట్టుబట్టి తెలంగాణ సాధించుకున్నామని, అదే పట్టుదలతో తెలంగాణ స్వరాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుం టున్నామని, దళితుల సమగ్రాభివృద్ధి కూడా అంతే పట్టుదలతో సాధించుకుని తీరుతామని సీఎం స్పష్టం చేశారు. పట్టుబడితే తప్పకుండా సాధించే లక్షణం తెలంగాణ సమాజం ప్రత్యేకతని సీఎం అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ లో శుక్రవారం ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు అధ్యక్షతన 'తెలంగాణ దళితబంధు అమలుతీరు పై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం కెసిఆర్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి తెలంగాణ తెచ్చుకున్నాం. తెచ్చుకున్న తెలంగాణను ఏడేండ్లలో అద్భుతంగా అభివృద్ధి చేసుకున్నం. సాగు నీటి రంగాన్ని పునరుజ్జీవ నం చేసుకున్నాం. దండగన్న వ్యవసాయాన్ని పండగ చేసుకున్నాం. కరెంటు ను నిరంతరాయంగా ఇచ్చుకుంటున్నాం. ఒకనాడు కూలీ పనికి పోయిన రాష్ట్రంలో 3 కోట్ల టన్నుల ధాన్యాన్ని పండించుకుంటున్నాం. రాష్ట్రం వచ్చిన నాడు అర్థంకాని పరిస్థితుల నుంచి అర్థవంతమైన, గుణాత్మకాభివృద్ధి దిశగా తెలంగాణ అడుగులేస్తున్నది. ఆకలి



2లో..

## చిన్నారికి నామకరణం చేసిన సీఎం



- తారక రామారావుగా నామకరణం
- చిన్నారి ఇంటిపేరు కలిగేటి కావడంతో కేటీఆర్ అంటూ పార్టీ శ్రేణుల హర్షం

డెస్క్ , నేటిధాత్రి: కరీంనగర్ జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం కేసీఆర్ ఓ చిన్నారికి నామకరణం చేశారు. పర్యటనలో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్‌లో దళితబంధు అమలుపై మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమీక్ష అనంతరం కరీంనగర్ జిల్లా రామడుగు ఎంపీపీ కలిగేటి కవిత, లక్ష్మణ్ దంపతులు సీఎం కేసీఆర్‌ను కలిసి తమ కుమారుడికి పేరు పెట్టాలని కోరారు. చిన్నారిని ఆప్యాయంగా చేతుల్లోకి తీసుకున్న సీఎం కేసీఆర్.. దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ చిన్నారికి 'తారక రామారావు'గా నామకరణం చేశారు. ఎంపీపీ ఇంటిపేరు కలిగేటి కావడం.. చిన్నారి పేరు తారక రామారావుగా పెట్టడంతో అక్కడే ఉన్న కొంత మంది పార్టీ శ్రేణులు కేటీఆర్ (కలిగేటి తారక రామారావు) అని చర్చించుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది.

## అంబాసిడర్‌గా సోనుసూద్

### 'దేశ్ కే మెంటార్స్' కార్యక్రమానికి నియామకం

- మీడియా సమావేశంలో ప్రకటించిన సీఎం కేజ్రీవాల్



2లో..

దిల్లీ ,నేటిధాత్రి: కొవిడ్ కల్లోలం వేళ.. ఆపన్న హస్తం అందించిన రియల్ హీరో సోనూసూద్ ఇప్పుడు సరికొత్త బాధ్యతలు స్వీకరించారు. దిల్లీ ప్రభుత్వం త్వరలో తీసుకురానున్న 'దేశ్ కే మెంటార్స్' కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులయ్యారు. ఈ విషయాన్ని శుక్రవారం దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వెల్లడించారు. దానిలో భాగంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేజ్రీవాల్, సోనూసూద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడుతూ 'త్వరలో మా ప్రభుత్వం ప్రారంభించనున్న 'దేశ్ కే మెంటార్స్'

## తాత్కలిక చీఫ్ జస్టిఫ్‌గా ఎంఎస్ రామచంద్రరావు

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్



2లో..

హైదరాబాద్,నేటిధాత్రి: తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎంఎస్ రామచంద్రరావు నియామకం అయ్యారు. అత్యంత సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ రామచంద్రరావుకు ప్రధాన న్యాయమూర్తి బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఉత్తర్వులు జారీ చేశారు.

### జస్టిస్ ఎంఎస్ రామచంద్రరావు హైదరాబాద్ వ్యక్తే

తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ ఎంఎస్ రామచంద్రరావు హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి. 1966, ఆగస్టు 7న హైదరాబాద్‌లో జన్మించారు. నగరంలోని సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో పదో తరగతి వరకు చదివారు. ఇంటర్ లిటిల్ ఫ్లవర్ కాలేజీలో, బీఎస్సీ భవన్స్ న్యూ సైన్స్ కాలేజీలో పూర్తి చేశారు. 1989లో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి లా పట్టా పుచ్చుకున్నారు. ఎల్ఎల్‌బీ తృతీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించినందుకు సీవీఎస్ఎస్ ఆచార్యులు గోల్డ్ మెడల్‌ను రామచంద్రరావు అందుకున్నారు. 1989, సెప్టెంబర్ నెలలో అడ్వకేట్‌గా తన పేరును నమోదు చేసుకున్నారు. 1991లో యూకేలోని

## సెప్టెంబర్ 2న తెరాస జెండా పండగ

- ఉద్యమ నాయకుడు, సీఎంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నరు
- కుక్కకాటుకు చెప్పుదెబ్బ తప్పదు
- సీఎం గురించి మాట్లాడితే కేంద్రమంత్రినే అరెస్ట్ చేశారు
- ఇక్కడ కూడా చేయమంటారా...?
- దొంగను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని చేశారు
- బండి సంజయ్ పాదయాత్ర అస్తుల అమ్మాకానికా.?
- మీడియా సమావేశంలో తెరాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,నేటిధాత్రి: టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ ఆదేశం మేరకు పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం కార్యాచరణను రూపొందించాం అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సెప్టెంబర్ 2వ తేదీన 12,769 గ్రామ పంచాయతీల్లో, 142 మున్సిపాలిటీల్లో టీఆర్ఎస్ జెండా పండుగ నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జెండా పండుగతో పాటు గ్రామ కమిటీలు, వార్డు కమిటీల నిర్మాణం చేయాలని సూచించారు. అదే

2లో..

## బొమ్మినేని అఖండ విజయం

### మంచితనానికి పట్టం కట్టిన వ్యాపారస్తులు



ఏనుమాముల(వరంగల్)నేటిధాత్రి: వరంగల్ నగరంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఎన్నికలలో బొమ్మినేని రవీందర్ రెడ్డి ప్యానల్ విజయ దుందుభి మ్రోగించింది ప్రధాన ప్రత్యర్థి సాదుల దామోదర్ పానెల్ లో ఏ ఒక్కరు గెలవలేకపోయారు. మొత్తం పోలైన వోట్లు 1060 కాగా అందులో బొమ్మినేని రవీందర్ కు 631వోట్లువచ్చాయి ఈ ఎన్నికలతో వ్యాపారుల లో ఎంతటి వ్యతిరేకత ఉందో ఇట్టే అర్థమవుతుంది మార్పును స్వాగతిస్తూ మార్కెట్ వ్యాపారస్తులు , గుమస్తాలు, హమాలీలు పెద్ద ఎత్తున టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు.

## మల్లారెడ్డి భూ అక్రమాలపై ఆధారాలివిగో

- అక్రమార్కులను పక్కన్న పెట్టుకుని నీతీ వ్యాఖ్యలా..?
- మంత్రిగా ఉండి భూ అక్రమాలకు పాల్పడితే చర్యలుండవా
- 16 ఎకరాల భూమి మల్లారెడ్డి బావమరిది యజమానెలా అయ్యారు
- ఫీజ రీ ఎంబార్స్‌మెంట్ పేర వందల కోట్ల అక్రమాలు
- న్యాక్ నిషేదిస్తే ...కేసీఆర్ అనుమతినిచ్చాడు
- భూమి పెరగడానికి ఇదేమన్నా కేసీఆర్ ముక్కా
- మల్లారెడ్డికి ఒక న్యాయం.. ఈటల, రాజయ్యకు ఒక న్యాయమా..?
- మల్లారెడ్డి అక్రమాలపై సీఎం విచారణకు ఆదేశించాలి
- మీడియా సమావేశంలో పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,నేటిధాత్రి: మంత్రి మల్లారెడ్డి భూ అక్రమాలకు సంబంధించి తన వద్ద ఆధారాలున్నాయని, టీపీసీసీ అధ్యక్షుడు, ఎంపీ రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్ చుట్టు పక్కల భూములు కొనుగోలు చేస్తే సేల్‌డీడ్ చేయాల్సిందేనని.. కానీ 16 ఎకరాలకు మల్లారెడ్డి బావమరిది ఎలా యజమాని అయ్యారో వివరాలు లేవన్నారు. గిఫ్ట్ డీడ్ చూపెట్టి మల్లారెడ్డి వర్సిటీకి అనుమతి తెచ్చుకున్నారని ఆరోపించారు. గుండ్ల పోచంపల్లి గ్రామంలో 650 సర్వే నెంబరులో ఉన్న భూమి 22 ఎకరాల 20గుంటలు. తాజాగా ధరణి వివరాల ప్రకారం.. 33 ఎకరాల 26 గుంటలు అయింది. ఇది ఏమైనా కేసీఆర్ నాటిన మొక్కా.. పెరిగి పెద్దది అవ్వడానికి? ఇందులో 16 ఎకరాలు మల్లారెడ్డి బావమరిది శ్రీనివాస్ పేరు మీద ఉంది. ఈ భూమిలోనే మల్లారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుపై గిఫ్ట్ డీడ్ పెట్టి, యూనివర్సిటీకి అనుమతి తీసుకున్నారు. 2004లో ఇదే భూమిని గ్రామ పంచాయతీ లేఅవుట్‌లుగా అమ్మారు. ఆ తర్వాత మళ్లీ హెచ్ఎండీఏ పేరుతో ఇదే భూమిని లేఅవుట్‌లు వేసి విక్రయించారు. 650 సర్వే నెంబర్‌లో లేఔట్‌లు చేసి, రెండుసార్లు ప్లాట్లు అమ్మారు. అమాయక ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసిన తర్వాత 22 ఎకరాలు కాస్తా.. 33 ఎకరాలు ఎలా అయింది? అందులో 16 ఎకరాలు శ్రీనివాస్‌రెడ్డికి ఎలా వచ్చింది? దీని వెనుకున్న అక్రమాలపై పాత్రికేయ మిత్రుల ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి దృష్టికి తీసుకొస్తున్నా. మీ మంత్రివర్గంలో నీతి, నిజాయతీ కలిగిన వాళ్లుగా చెబుతున్న వీరు ఈ అక్రమాలు ఎలా చేశారో చెప్పాలి. అంతేకాదు, జవహర్‌నగర్‌లో ఉన్న ఐదెకరాల

2లో..

# వివక్షకు సమాజమే కారణం

మొదటిపేజి తరువాయి

చావుల నుంచి అన్నపూర్ణగా ఎదిగింది రాష్ట్రం. కునారిల్లుతున్న కులవృత్తులను కోట్లాది రూపాయలు వెచ్చించి ఆర్థికంగా నిలబెట్టుకున్నం. గొర్రెల పెంపకం, చేపల పెంపకం, చేనేతకు ఆసరా, ఎంబీసీలకు అండగా నిలబడింది ప్రభుత్వం. అన్ని రంగాల ను, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాలను అండదండలు అందిస్తూ గత ఏడేండ్లుగా తెలంగాణ ప్రభుత్వం నేనున్నాననే ధీమాను స్ఫూర్తి ని అందిస్తున్నదన్నారు.రైతుబంధు, రైతు బీమాతో రైతులకు వ్యవసాయానికి ఉ పశమనాన్ని కలిగించినం. గత వలసపాలనలో అన్ని రంగాల్లో గాడి తప్పిన తెలంగాణ నేడు ఒక దరికి చేరుకున్నది. బీ డీ కార్మికులకు, ఒంటరి మహిళలకు, బోదకాలు బాధితులకు పెన్షన్ అందిస్తున్న ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ. కళ్యాణలక్ష్మి, కేసిఆర్ కిట్, అమ్మఒడి వాహనాలు వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తున్నాము. ఇప్పుడిప్పుడే అన్ని రంగాలను సరిదిద్దుకుంటూ, సవరించుకుంటూ ఒక దరికి చేరుకున్నాం.నేను ఎప్పటినుంచో అనుకుంటున్న దళిత అభివృద్ధి కార్యచరణకు ఇప్పుడు సమయం వచ్చింది. నేను సిద్దిపేట ఎమ్మెల్యేగా వున్నప్పుడు సిద్దిపేటలో దళిత చైతన్య జ్యోతి కార్యక్రమాన్ని చేపట్టి దళిత జాతి అభ్యున్నతి కోసం కృషి చేసిన. దళితబంధు గత సంవత్సర మే ప్రారంభమయ్యేది ఉండే, కానీ కరోనా కారణం చేత ఆలస్యమైంది.ఇప్పుడు దళితబంధు మహాయజ్ఞానికి శ్రీకారం చుట్టాం. భారతదేశవ్యాప్తంగా దళితుల పరిస్థితి దారుణంగా ఉంది. ఉత్తర భారతదేశంలో దళితుల పరిస్థితిని చూస్తే, మానవత్వం ఉన్న ప్రతీ ఒక్కరు చలించిపోక తప్పదు. ఇకనైనా ఈ దేశంలో దళితుల పట్ల ఆర్థిక, సామాజిక వివక్ష పోవాలె. వారి కోసం కంకణబద్ధులై పనిచేసే ప్రభుత్వాలే నేటి అవసరం. తెలంగాణ ప్రభుత్వం హుజురాబాద్ లో పైలట్ ప్రాజెక్ట్ కింద అమలుపరుస్తున్న దళితబంధు కార్యక్రమాన్ని మీ అందరి సహకారంతో, తప్పకుండా విజయవంతం చేస్తాం. తెలంగాణ వ్యాప్తంగానే కాదు దేశానికే పాఠం నేర్పే విధంగా దళిత బంధును నిలబెడదాం. " అని సిఎం కెసిఆర్ అన్నారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ సబాల్ట్రన్ స్టడీస్ సెంటర్ ఏర్పాటు చేసి దళితుల సామాజిక, ఆర్థిక స్థితిగతుల పట్ల అధ్యయనం చేశాం. ప్రపంచ వ్యాప్తంగా 165 జాతులు ఆర్థిక, సామాజిక వివక్షకు గురౌతున్నయనే విషయాన్ని అధ్యయనం ద్వారా తెలుసుకున్నాం. భారతదేశ దళితుల పరిస్థితి కూడా ఈ 165 జాతుల మాదిరిగానే ఉందనే విషయాన్ని నిర్ధారణ అయ్యింది. దళితులకు ఆస్తులు లేవు, పై నుంచి సామాజిక వివక్ష, వారిలో వజ్రాలు ఉన్నాయి, కాని అవకాశాలు రావాలి. ఇప్పుడు ఆ అవకాశాన్ని తెలంగాణ ప్రభుత్వం ముందుకు తెచ్చింది. ఇది చిల్లర మల్లర ఓట్ల కోసం చేపట్టిన కార్యక్రమం కాదు, ఆదరబాదర అవసరం లేదు, ప్రతి దళితుల కుటుంబాన్ని పేరు పేరున అభివృద్ధిపరిచే దాకా ఈ కార్యక్రమం కొనసాగుతుంది. సమగ్ర కుటుంబ సర్వే లో రాష్ట్రంలో 17 లక్షల దళిత కుటుంబాలు ఉన్నాయని తేలింది, దాదాపు 75 లక్షల దళిత జనాభా తెలంగాణ రాష్ట్రంలో ఉంది, అంటే తెలంగాణ జనాభాలో 18 శాతం దళితులు ఉన్నారు. దళిత జనాభా పెరుగుతున్నది. దాని తగ్గట్లు రాబోయే కాలంలో వారి రిజర్వేషన్ల శాతం పెంచుకునే ప్రయత్నం చేద్దామని సిఎం అన్నారు. తెలంగాణ కోసం నేను కదిలిన నాడు నా వెంట మీరంతా కదిలింర్రు, తెలంగాణను సాధించుకునే దాకా నా వెంట నడిచింర్రు, నేను కొట్లాడితే నాకు సహకరించింర్రు. గత ఏడు యెండ్లుగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమానికి అండగా నిలబడుతున్నారు. తెలంగాణ పోరాటంలో మీ సహకారం నిజమైనదైతే తెలంగాణ దళితుల అభివృద్ధి కోసం అదే ఉద్యమ స్ఫూర్తితో నేను చేస్తున్న పోరాటానికి కూడా నాకు సహకారం అందించాలని తెలంగాణ సమాజానికి సి.ఎం. కెసిఆర్ పిలుపునిచ్చారు. రైతు బంధు తదితర సహాయ, సహకారాలు అందించి ఎట్లైతే వివక్షకు గురైన తెలంగాణ వ్యవసాయ రంగాన్ని పట్టుబట్టి అభివృద్ధి పరుచుకున్నామో, వివక్షకు గురౌతున్న తెలంగాణ దళిత జాతిని అభివృద్ధి చేసుకోవడంలో కూడా అదే సిద్ధాంతం ఇమిడి ఉన్నదని సిఎం అన్నారు. రైతు బంధు ఆర్థిక సాయాన్ని ఉ ద్యోగస్తులు, వారు, వీరు అనే తేడా లేకుండా ఎట్లైతే పరిమితులు లేకుండా అందిస్తున్నామో, అదే పద్ధతిలో దళిత బంధుకు కూడా పరిమితులు లేవన్నారు. దళిత బస్తీలోని దరిద్రాన్ని బద్దలుకొట్టాలంటే ఉద్యోగస్తులకు కూడా దళిత బంధు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఎస్సీ వర్గాల్లోని అన్ని ఉప కులాలకు దళిత బంధు వర్తిస్తుందని తెలిపారు. దండుగన్న వ్యవసాయాన్ని పండుగలా మార్చడానికి, ఉజ్వలంగా వెలుగొందాలని ఎట్లైతే ప్రభుత్వం ఆర్థికంగా ఊతం ఇచ్చిందో అదే పద్ధతిలో నిరాశ నిస్పృహలకు గురైన దళిత జాతి సముద్ధరణకు కూడా ఆర్థికంగా అండదండలు అందితేనే వారు తలెత్తుకొని సమాజంలో తిరుగుతూ గుణాత్మక జీవనాన్ని కొనసాగిస్తారనే, దార్శనికతతో తెలంగాణ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని అమలు చేస్తున్నదన్నారు. హుజురాబాద్ నుంచి ప్రారంభమయ్యే దళిత చైతన్య జ్యోతి తెలంగాణ వ్యాప్తంగా విస్తరించి దేశానికే వెలుగులు పంచనున్నదని, అణగారిన దళిత వర్గాల్లో చైతన్యాన్ని తీసుకువస్తుందన్నారు. ఎట్లైతే స్పష్టమైన అవగాహనతో తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి గమ్యాన్ని ముద్దాడామో అంతే స్పష్టమైన అవగాహనతో దళిత బంధు ఉద్యమాన్ని నడిపించి, గమ్యాన్ని ముద్దాడుతామని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.సాగు నీటి రంగం ,వ్యవసాయ రంగానికి ఎట్లైతే లక్షలాది కోట్ల రూపాయలను ఖర్చు చేసి పునరుజ్జీవనం చేసుకున్నామని, అదే పద్ధతిలో లక్ష డబ్బై ఐదు వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి యావత్తు తెలంగాణ దళిత కుటుంబాలను దశల వారీగా రాబోయో కాలంలో అభివృద్ధి పరుచుకుంటామన్నారు. ప్రతి ఏటా 20 నుంచి 30 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ 2 నుంచి 3 లక్షల దళిత కుటుంబాలకు దళిత బంధు కార్యక్రమాన్ని దశల వారీగా అమలుపరుస్తామని సిఎం తెలిపారు. దళితుల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన దళిత బంధు కార్యక్రమాన్ని అన్ని దళిత కుటుంబాలకు చేర్చేందుకు, ప్రతి దళిత కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు దళిత మేధావి వర్గం నడుము బిగించాలని సిఎం అన్నారు. " గ్రామాలకు తరలండి, దళిత గూడాలలో ప్రతి కుటుంబాన్ని కలవండి, వారితో మాట్లాడండి, వారికేమీ కావాలో తెలుసుకొండి. ప్రేక్షకపాత్ర వహించవద్దు, మన జాతిని మనమే బాగు చేసుకోవాల"ని దళిత మేధావి వర్గం, యువతకు సిఎం పిలుపునిచ్చారు. దళిత బంధు పథకం ద్వారా అమలుపరుస్తున్న పలు కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాన్ని వెంట తీసుకొని వెళ్లి అందులో పొందుపర్చిన వివిధ వ్యాపార, ఉపాధి మార్గాలను వివరించలన్నారు. లబ్దిదారులే స్వయంగా వారి పనిని ఎంచుకునేందుకు సహకరించాలని అధికార యంత్రాంగానికి సిఎం స్పష్టం చేశారు. పలాన పనినే చేయాలని గాని పలాన చోటనే చేయాలని గాని నిబంధనలు ఏమీ లేవన్నారు. నచ్చిన, చేయవచ్చిన పని చేసుకొవచ్చున్నారు. అదే సందర్భంలో అందరూ ఒకే పని కాకుండా భిన్నమైన పనులను ఎంచుకోవడం ద్వారా ఆర్థికంగా మరింతగా లబ్ధి పొందవచ్చునన్నారు. ప్రభుత్వం లైసెన్సులు ఇచ్చే ఫర్టిలైజర్, మెడికల్, వైన్స్ తదితర రంగాల్లో దళితులకు రిజర్వేషన్లు కలిపిస్తామన్నారు. హాస్టల్స్, హాస్పిటల్స్ కు విద్యుత్ రంగ సంస్థలకు మెటీరీయల్ సప్లయ్ చేసే అంశంలో, సివిల్ సప్లయ్స్ రంగలో కూడా దళితులకు అవకాశాలను మెరుగుపరుస్తామన్నారు. కాంట్రాక్టర్ రంగంలో కూడా కొంత శాతం రిజర్వేషన్ కోసం ఆలోచన చేస్తామన్నారు. తెలంగాణ పరిశ్రమల రంగంలో ఇప్పటివరకు 2 లక్షల 20 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, తద్వారా 15 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కాయని, అదే పద్ధతిలో 1.75 లక్షల కోట్ల రూపాయలను దళితులకు పెట్టుబడిగా పెట్టడం ద్వారా అది తిరిగి పునరుత్పాదకతను సాధిస్తుందని, లక్షలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను దళిత బంధు పథకం అందిస్తుందని సిఎం అన్నారు. గ్రామ , మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో దళిత బంధు కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు సిఎం తెలిపారు. దళిత బంధు కార్యక్రమం అమలుతో పాటు ఒక్కసారి అభివృద్ధి చెందిన కుటుంబం కిందపడకుండా రక్షణ నిధి " సపోర్టివ్ స్ట్రక్చర్" ను ఏర్పాటు చేశామని, ఇటువంటి విధానం ప్రపంచంలోనే ఒకటి, రెండు చోట్లో ఉంటుందని, దేశంలో ఇదే మొదటిదని సిఎం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో దళిత బంధు కమిటీలు ఈ రక్షణ నిధిని పర్యవేక్షణ చేస్తాయని, ఆపద వచ్చిన వారిని ఆదుకొంటూ వారిని తిరిగి నిలబెడతాయని సిఎం తెలిపారు. హుజురాబాద్ లో దళిత బంధు పథకం పైలెట్ ప్రాజెక్ట్ అమలు తీరుతెన్నుల పై అధికారులతో చర్చించిన సిఎం కెసిఆర్ పలు సూచనలు చేశారు. మొదటగా ప్రతి కుటుంబాన్ని వారి స్థితిగతులను తెలుసుకొనే విధంగా దళిత కుటుంబ గణన చేయాలన్నారు. చేపట్టిన పనిని ఇష్టంతో సమర్ధవంతంగా నిర్వహించగలిగే పరిస్థితి లబ్దిదారునికి ఉందా, లేదా అనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. వారికి తెలువకపోతే అర్థం చేయించాలని సిఎం తెలిపారు. లబ్ధిదారులకు దళిత బంధు పథకం ఆర్థిక సహాయం అందే విధంగా ప్రత్యేకంగా " తెలంగాణ దళిత బంధు బ్యాంకు ఖాతాను తెరిపించాలని, అందుకు బ్యాంకర్ల సహకారం తీసుకోవాలని సిఎం అధికారులకు సూచించారు. దళిత బంధు అకౌంట్ ను ట్యాగ్ చేసుకొని ఆన్ లైన్లో లబ్ధిదారు కుటుంబం చేపట్టిన పని పురోగతిని నిరంతర పర్యవేక్షణ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తగు సలహాలు, సూచనలు అందిస్తుండాలని సిఎం తెలిపారు.దళిత కుటుంబాల వద్దకు వెళ్ళినప్పుడు అధికార భాషలో కాకుండా జనం భాషలోనే అర్థమయ్యే రీతిలో మాట్లాడాలని సూచించారు. ఓపినియన్ మేకర్స్ గా ఫెసిలిటేటర్లుగా ఒక సామాన్య కార్యకర్త లాగా ప్రజలతో వ్యవహరించాలని, వారితో ఇంటిమసి పెంచుకోవాలని సూచించారు. ఉద్యమ స్ఫూర్తితో పని చేయాలన్నారు. దళిత మేధావులు, విద్యార్థులు అధికారులకు సహకరిస్తారని, అండగా నిలబడుతారని తెలిపారు. ఇందుకు సంబంధించి త్వరలో హైదరాబాద్ లో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసుకుందామన్నారు. దళిత బంధు రాబోయే కాలంలో మహా ఉద్యమంగా మారబోతుందని, హుజురాబాద్ నియోజకవర్గం యావత్ తెలంగాణ కు ట్రైనింగ్ గ్రౌండ్ కాబోతున్నందని సిఎం అన్నారు. ఎస్సీ వెల్ఫేర్ మంత్రి , బి.సి. వెల్ఫేర్ మంత్రి, కరీంనగర్ జిల్లా వారే కావడం, ఫైనాన్స్ మినిస్టర్ పక్క నియోజకవర్గమమే కావడం హుజురాబాద్ పైలెట్ ప్రాజెక్టు విజయవంతానికి మార్గం మరింత సుగమం అయిందని సిఎం తెలిపారు. పాల ఉత్పత్తి రంగంలో కరీంనగర్ డైయిరీ సక్సెస్ స్టోరీ చూసి తనకెంతో గర్వంగా ఉందని సిఎం సంతోషం వ్యక్తం చేశారు. పాల ఉత్పత్తికి కరీంనగర్ జిల్లాలో అనుకూల వాతావరణం ఉందని, దళిత బంధు పథకంలో భాగంగా ఔత్సాహికుల కోసం డైయిరీ ఫామ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధించి కరీంనగర్ డైయిరీ యజమానులతో మాట్లాడి పాల సేకరణ విషయంలో సహకారం తీసుకొవాలని, తద్వారా హుజురాబాద్ లో డైయిరి ఫామ్ ఏర్పాటు చేసిన దళిత బంధు లబ్ధిదారులకు ఆర్థికాభివృద్ధి దోహదపడాలని అధికారులకు సిఎం తెలిపారు. అవసరమైతే లక్ష లీటర్ల వరకు పాలను అదనంగా కొనుగోలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు సమావేశంలో పాల్గొన్న కరీంనగర్ డైయిరీ యజమాని ప్రకటించడంతో సిఎం సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న దళిత సంఘాల నేతలు, మేధావులు, సీనియర్ రాజకీయ నాయకులతో సిఎం చర్చించారు. వారిచ్చిన సూచనలను నోట్ చేసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. కాగా సిఎం కెసిఆర్ చేపట్టిన దళిత బంధు కార్యక్రమం కేవలం ఆర్థికంగా మాత్రమే కాకుండా దళితుల సాధికారతను, సామాజిక వివక్ష నుంచి దూరం చేసి దళిత ఆత్మగౌరవాన్ని అత్యున్నత స్థాయిలో నిలుపనున్నదని, వక్తలు అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ నాడు రాజ్యాంగ రచన కోసం చేసిన మేధో మథనం వంటి శ్రమ, దళిత బంధు రూపకల్పన, అమలు కోసం సిఎం కెసిఆర్ చేస్తున్నారని సమావేశంలో పాల్గొన్న దళిత సంఘాల నేతలు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మంత్రులు హరీశ్ రావు, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ఎంపీ సంతోష్ కుమార్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, మాజీ మంత్రి కడియం శ్రీహరి, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండా శ్రీనివాస్, మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్, సీఎంఒ కార్యదర్శులు స్మితా సభర్వాల్, రాహుల్ బొజ్జా, కరీంనగర్ కలెక్టర్ కర్ణన్, హనుమకొండ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, కరీంనగర్ మేయర్ సునీల్ రావు, మాజీ మేయర్ రవీంద్రసింగ్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, నాయకులు కౌశిక్ రెడ్డి, పెద్ది రెడ్డి, బ్యాంకర్లు, సంక్షేమ శాఖ అధికారులు, రాష్ట్ర, జిల్లా దళిత సంఘాల నేతలు మేడి మహేష్, కంసాల శ్రీనివాస్, బొగ్గుల మల్లేశం, దుంపల జీవన్, గోసుకంటి అరుణ్, నల్లా కనకరాజు, రాష్ట్ర స్థాయి దళిత బంధు రిసోర్స్ పర్సన్స్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి భూ అక్రమాలపై ఆధారాలివిగో

మొదటిపేజి తరువాయి

ప్రభుత్వ భూమిలో రిజిస్ట్రేషన్ నిషేధించిన తర్వాత భూమి ఎలా బదిలీ అయ్యింది? గజ దొంగలను పక్కన పెట్టుకుని... కేటీఆర్ నీతులు చెబుతున్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్‌లో వందల కోట్ల దుర్వినియోగం జరిగినట్టు విజిలెన్స్ నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక బయట పెట్టాలి. మల్లారెడ్డి విద్యా సంస్థలు... ఫోర్జరీ సర్టిఫికెట్‌లు పెట్టిన దొంగ మల్లారెడ్డి" అని రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు.

### న్యాక్ నిషేదిస్తే ...కేసీఆర్ అనుమతినిచ్చాడు

తెలంగాణలో మంత్రి మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ గ్రేడింగ్ కోసం న్యాక్ కు 2019లో అప్లై చేస్తే.. తప్పుడు పత్రాలు పెట్టారని న్యాక్ 5 ఏండ్లు నిషేధించిందన్నారు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. న్యాక్ నిషేధిస్తే.. కేసీఆర్ యూనివర్సిటీకి అనుమతిలిచ్చారని ఆరోపించారు. 420ని కేసీఆర్ మంత్రిని చేసి పక్కన కుర్చోపెట్టుకున్నాడన్నారు. నకిలీ పెట్టిన పెట్టిన దొంగ మల్లారెడ్డి అని అన్నారు. లంగ దొంగను వెనుకేసుకొస్తున్న.. కేసీఆర్, కేటీఆర్ లఫంగాలు కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ మూడు చింతలపల్లి ఊరిని దత్తత తీసుకుని..ఆ ఊరి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు రేవంత్ రెడ్డి.ఆ ఊరిని అభివృద్ధిని చేస్తే..మేము ఎందుకు అక్కడ దీక్ష చేస్తామని ప్రశ్నించారు. ఇదే విషయంపై నిలదీసే ప్రయత్నం చేస్తే..ఇష్టం వచ్చినట్లు మాదారన్నారు. తిట్టుకుందాం అంటే.. ఎక్కడికి రమంటే అక్కడికి వస్తా.. ప్రగతి భవన్ కు రమన్నా వస్తా అని అన్నారు రేవంత్ రెడ్డి

### భూమి పెరగడానికి ఇదేమన్నా కేసీఆర్ ముక్కా

మంత్రి మల్లారెడ్డి భూ కబ్జాపై తీవ్రంగా స్పందించారు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. హైదరాబాద్ గాంధీ భవన్ లో మాట్లాడిన ఆయన.. ఓ రియల్టర్ చేసిన లే ఔట్ లో తన మామూళ్ళు ఇవ్వాలని మంత్రి మల్లారెడ్డి మాట్లాడినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ ఫామ్ అమ్మకాల బాగోతం కూడా బయటికొచ్చిందన్నారు. దీనిపై సీఎం కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో అవినీతి ఆరోపణలపై చర్యలు తీసుకోవడం లో ఎవరైన ఒక్కటే అన్న సీఎం..కొడుకైన, కూతురినైనా జైలుకు పంపిస్తా అని కూడా అన్నారని చెప్పుకొచ్చిన రేవంత్..ఇప్పుడు మంత్రి మల్లారెడ్డి .. భూ కబ్జాలపై ఆధారాలను బయటపెడ్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. 1965-66 నుండి 2001-02 వరకు గుండ్ల పోచంపల్లి లో సర్వే 650లో 22 ఎకరాల 8 గుంటలు వుందని..ధరణి వచ్చాక 2021 లో అదే భూమి 33 ఎకరాల 26 గుంటలు అయ్యిందన్నారు. భూమి పెరగడానికి ఇదేమన్నా కేసీఆర్ ముక్కా అని ప్రశ్నించారు. మల్లారెడ్డి బామ్మర్ది శ్రీనివాస్ రెడ్డి పేరుతో 16ఎకరాల భూమి ధరణిలో నమోదైందని.. అది కూడా ఎలా వచ్చిందో కూడా తెలీదన్నారు. ఆ భూమి మల్లారెడ్డి ట్రస్ట్ కు గిఫ్ట్ డీడ్ అయ్యిందన్నారు. 2004లో దేవర యంజాల్ లో జిపి లే అవుట్ పేరుతో అమ్మారని.. అదే భూమిని 2015 లో %నవీణాా% పర్మిషన్ పేరుతో మరోసారి అమ్మినట్లు తెలిపారు. జవహర్ నగర్ లో సర్వే నెంబర్ 408 లో 5ఎకరాల భూమి సర్కార్ భూమి వుంది. దాన్ని అధికారులు కూడా సర్కార్ భూమి అని బోర్డు పెట్టారని...కానీ ఆ భూమి శాలిని రెడ్డి పేరుపై డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ అయ్యిందన్నారు. అదే భూమిలో మల్లారెడ్డి సీఎంఆర్ ఆస్పత్రి నిర్మించి.. వైద్య వ్యాపారం చేస్తున్నాడని తెలిపారు.

### మల్లారెడ్డికి ఒక న్యాయం...ఈటల, రాజయ్యకు ఒక న్యాయమా..?

మంత్రి మల్లారెడ్డి భూ కబ్జాపై తీవ్ర ఆరోపణలు చేశారు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. కబ్జాలపై తాము నిలదీసే ప్రయత్నం చేస్తే.. ఉన్మాదిలా, పిచ్చికుక్కలా మల్లారెడ్డి మాట్లాడిండన్నారు. అవినీతి ఆరోపణలతో మాజీ మంత్రి రాజయ్య పై సీఎం కేసీఆర్ చర్యలు చేపట్టారని..అదే విదంగా దేవర యాంజల్ భూములను కబ్జా చేశారని ఈటల రాజేందర్ ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేశారని అన్నారు. అలాంటిది మల్లారెడ్డి.. భూ కబ్జాలపై ఆధారాలను తాము బయట పెడుతున్నా కేసీఆర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఆధారాలతో మల్లారెడ్డి పై ఆరోపణలు చేస్తున్నానన్న రేవంత్ రెడ్డి.. రాజయ్య, ఈటలకు ఒకన్యాయం.. మల్లారెడ్డికి మరో న్యాయమా అని ప్రశ్నించారు. మల్లారెడ్డి భూ కబ్జాలపై సీఎం విచారణకు ఆదేశించాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

# సెప్టెంబర్ 2న తెరాస జెండా పండగ

మొదటిపేజి తరువాయి

రోజు సీఎం కేసీఆర్ ఢిల్లీలో టీఆర్ఎస్ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరూ ఆ కార్యక్రమంలో పాల్గొంటారు అని కేటీఆర్ తెలిపారు. సెప్టెంబర్ 2 నుంచి 12వ తేదీ వరకు గ్రామ, వార్డు కమిటీల ప్రక్రియ నిర్వహించాలి. సెప్టెంబర్ 12 నుంచి 20వ తేదీ లోపు మండల కమిటీలు,పట్టణ కమిటీలు ఏర్పాటు చేయాలి. వీటి తర్వాత ఎమ్మెల్యేలు, ఇంచార్జిలు సమక్షంలో జిల్లా అధ్యక్షుడు, కార్యవర్గం ఎంపిక ఉంటుంది. సెప్టెంబర్ 20 తర్వాత రాష్ట్ర కార్యవర్గం ఎంపిక జరుగుతుంది. ఈ కమిటీలన్నీ సెప్టెంబర్ చివరి వరకు పూర్తవుతాయి.
హైదరాబాద్‌లో బస్తీ కమిటీలు, డివిజన్ కమిటీలు ఏర్పాటు చేస్తాం. పార్టీ యొక్క నియామవళి ప్రకారం.. క్రియాశీల సభ్యులను ఎంపిక చేస్తారు. 51 శాతానికి పైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీతో పాటు మహిళలకు భాగస్వామ్యం కల్పిస్తాం. సోషల్ మీడియాకు సంబంధించి కమిటీలు వేయాలని నిర్ణయించాం. మండల, పట్టణ, నియోజకవర్గ కమిటీలు ఏర్పాటు చేస్తాం అని కేటీఆర్ పేర్కొన్నారు.
తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఎవరూ దిక్కు లేక పక్క పార్టీలో నుంచి ఒకర్ని దిగుమతి చేసుకున్నారు. చంద్రబాబు తొత్తు, బినామీని తీసుకొచ్చి పార్టీకి అధ్యక్షుడిని చేశారు. డబ్బు సంచులతో దొరికిపోయినొన్ని అధ్యక్షుడిని చేశారు. ఆయన పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతుండు. నోరు పారేసుకుంటున్నాడు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.
తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణను సాధించిన నాయకుడు, సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర గల నాయకుడు, ప్రజల దశాబ్దాల కలను నెరవేర్చిన నాయకుడు కేసీఆర్. ప్రజల ఆశీర్వాదంతో రెండు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు. అలాంటి నాయకుడిని పట్టుకొని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఆయన కాలి గోరికి కూడా సరిపోని కొంతమంది నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. కుక్క కాటుకు చెప్పు దెబ్బ తప్పదు.. ప్రతిపక్షాలకు కూడా అలానే బుద్ధి చెప్తాం అని కేటీఆర్ అన్నారు. సహనానికి ఓపిక ఉంటుంది. ఓపికకు కూడా హద్దులుంటాయి. రాజకీయాల్లో సంస్కారవంతంగా మాట్లాడాలని కోరుకుంటారు. కానీ ఆ పరిస్థితి లేదు. తప్పని పరిస్థితుల్లోనే మాట్లాడుతున్నాం. మహారాష్ట్రలో ముఖ్యమంత్రిని ఒక మాట అంటే కేంద్ర మంత్రి అని కూడా చూడకుండా లోపల పడేశారు. మరి మేం కూడా చేయమంటారా? అని కేటీఆర్ ప్రశ్నించారు.
జర్నలిస్టు ముసుగులో ఉండి కొందరు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. జర్నలిజం ముసుగులో బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారు. చట్టం తన పని తాను చేసుకుపోతోంది అని కేటీఆర్ స్పష్టం చేశారు.
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్రపై టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఆయన పేరు బండి సంజయ్.. పెట్రోల్ ధర ఎక్కువైవందని బండిలో తిరగకుండా.. పాద యాత్ర చేస్తున్నాడంటా అని విమర్శించారు. ఆయనకు వచ్చిన సమస్య ఏంటి? ప్రజా సంగ్రామ యాత్ర ఎందుకు చేస్తున్నాడో చెప్పాలని డిమాండ్ చేశారు. గతేడాది అక్టోబర్‌లో హైదరాబాద్‌లో వరదలు వచ్చాయి.. అదే సమయంలో వరదలు వచ్చిన గుజరాత్‌కు రూ. 1000 కోట్లు, ఇంకో చోట రూ. 500 కోట్లు ఇచ్చాం. తెలంగాణకు మొండి చెయ్యి చూపాం. అయినా తమను ఆశీర్వదించండి అని అడుగుతారా? అని కేటీఆర్ ప్రశ్నించారు
బేచో ఇండియా ప్రారంభం
ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించిన రూ. 6 లక్షల కోట్ల ఆస్తులను అమ్మేస్తున్నట్లు కేంద్రం చెబుతోంది. మోదీ చెప్పినట్టు డిజిటల్ ఇండియా, మేకిన్ ఇండియా, స్కిల్ ఇండియా అయిపోయింది. ఇప్పుడు బేచో ఇండియా కార్యక్రమం ప్రారంభమైంది అని కేటీఆర్ విమర్శించారు. ఇంకైమేనా ఆస్తులు మిగిలిపోతే వాటిని గుర్తించి అమ్ముదాం అని యాత్రలు చేస్తున్నారా? అని బండి సంజయ్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. ప్రజలు అయితే అదే అనుకుంటున్నారు. మౌలాలిలో 21 ఎకరాల రైల్వే భూమిని అమ్మకానికి పెడుతున్నారని వార్తలు వచ్చాయి. ఇది కూడా 6 లక్షల కోట్ల ప్యాకేజీలో భాగమే. మోదీ 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఎందుకివ్వలేదు. ఈ ఏడేండ్లలో తెలంగాణ ప్రజలు కేంద్రానికి రూ. 2 లక్షల 72 వేల కోట్లు పన్నుల రూపంలో కట్టారు. కానీ కేంద్రం నుంచి తెలంగాణకు వచ్చింది మాత్రం రూ. లక్షా 45వేల కోట్లు మాత్రమే. ఒక్క పైసా కూడా అదనంగా ఇవ్వలేదు. ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదు. ఏ ముఖం పెట్టుకుని పాదయాత్ర చేస్తున్నారు అని కేటీఆర్ ప్రశ్నించారు.
పాదయాత్రలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నర్సరీలు, వైకుంఠధామాలు చూడు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద సాగులోకి వచ్చిన పొలాలు చూడు. రైతు ముఖంలో సంతోషం చూడు, పెన్షన్లు అందుకుంటున్న వృద్ధుల ముఖాల్లో సంతోషం చూడాలని బండి సంజయ్‌కు కేటీఆర్ సూచించారు. బీజేపీకి ఎందుకు ఓటేయ్యాలి. ఎందుకు ఆశీర్వదించాలి. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు.. మీ మాటలను నమ్మే స్థితిలో లేరు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

**కేసముద్రం (మహబూబాబాద్), నేటిధాత్రి:** కేసముద్రం మండల కేంద్రంలో జరిగిన తెలంగాణ హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశానికి ఎస్.కె మదర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూకేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను మరింత దూకుడుగా అమలుకు పూనుకున్నది అందులో భాగంగా నే భాగంగా విశాఖ ఉక్కు ఆయిల్ రక్షణ విమానయానం ఎల్ఐసి బ్యాంకులు తదితర ప్రభుత్వరంగ పరిశ్రమలను పూర్తిస్థాయిలో ప్రైవేటీకరించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతుందని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు ఎస్.కె మదర్ ఆరోపించారు రక్షణ రంగానికి సంబంధించి 41 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ లను 9 ట్రైనింగ్ సెంటర్ ను 52 పరిశోధనా సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం అంటే దేశ రక్షణ ప్రజా భద్రత వంటి అంశాల వంటి బాధ్యత నుండి ఇ వైదొలగడం ఆయన అన్నారు. మన రక్షణ రంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడమంటే ఆ పరిశ్రమలను స్వదేశీ విదేశీ బడా కార్పొరేట్ సంస్థలు నిర్వహించే విధంగా చట్టాలు చేయడం అంటే దేశ సార్వభౌమత్వాన్ని స్వతంత్రత దేశానికి ఉందనడం పచ్చి అబద్ధమని మోడీ ప్రభుత్వం స్పష్టం చేసింది ప్రభుత్వ రంగంలో ఉన్న విమానయాన సంస్థలను ముఖ్యంగా నాలుగు ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయాల తో పాటు 13 విమానాశ్రయాలను ప్రైవేటీకరించం అని ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం చాలా దుర్మార్గం అని ఆయన అన్నారు. ప్రభుత్వ విమానయాన సంస్థలు నష్టాల్లో ఉన్నాయన్న పేరుతో ఈ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్ వర్గాలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోంది ప్రపంచ బ్యాంక్ ఐఎంఎఫ్ వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా90వ దశకంలో వచ్చిన ఓపెన్ స్కై పాలసీలో భాగంగానే ఈ చర్యలు మోడీ ప్రభుత్వం తీసుకుంటుంది నిజానికి ఎయిర్లైన్స్ సంస్థలు ప్రభుత్వ విధానాల వలన నష్టాలు కూరుకుపోయాయి ఇండియన్ ఎయిర్ లైన్స్ ఎయిరిండియా సంస్థలను పార్లమెంటరీ కమిటీ సూచనలను కాదని ఆ రెండు సంవత్సరాల ను విలీనం చేయడం లాభాల్లో ఉన్న రోడ్లను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం ఇంజన్లు ఇతర విభాగాలు లేవన కారణంగా డిపోలకే 2452 విమానాలను పరిమితం చేసిందని వాస్తవానికి వీటన్నింటినీ వినియోగంలోకి తేవడానికి 2500 కోట్లు అవసరమని వాటిని మంజూరు చేయాలని ఎయిర్లైన్స్ సంస్థ అర్జీ పెట్టుకున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయకపోవడం తదితర కారణాలే ప్రభుత్వ ఎయిర్లైన్స్ సంస్థల నష్టాలకు కారణమని మదార్ పేర్కొన్నారు. అనన్య త్యాగాలతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కుపరిశ్రమ నూరు శాతం ప్రైవేటీకరించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజావ్యతిరేక కార్మిక వ్యతిరేక నిర్ణయమని ఆయన అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలహక్కు, దేశ ప్రజల హక్కు అని ఆయన అన్నారు.సుమారు లక్ష కోట్లకు పైగా విలువ చేసే విశాఖ ఉక్కు పరిశ్రమను దాని ఆస్తులను కేవలం 1100 కోట్లకే కార్పొరేట్ వర్గాలకు అప్పగించాలని నిర్ణయించడం ప్రజల సొమ్మును కారుచౌకగా బడా కార్పొరేట్ వర్గాలకు కట్టబెట్టడమేనని ఎస్.కె మదర్ వివరించారు.



# తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఎంఎస్ రామచంద్రరావు

మొదటిపేజి తరువాయి

కేంబ్రిడ్జి యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్ఎం పట్టా సాధించారు.

### సీజే జస్టిస్ హిమా కోహ్లీకి వీడ్కోలు

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ హిమా కోహ్లీ సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందిన నేపథ్యంలో హైకోర్టు జడ్జిలు శుక్రవారం ఆమెకు వీడ్కోలు పలికారు. వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమం జరిగింది. తెలంగాణ హైకోర్టు మొట్టమొదటి మహిళా చీఫ్ జస్టిస్‌గా హిమా కోహ్లీ ఈ ఏడాది జనవరి 7న నియమితులైనారు. సెప్టెంబర్ 1న పదవీ విరమణ చేయనున్న సందర్భంలోనే ఆమెకు సుప్రీం జడ్జిగా పదోన్నతి లభించడం విశేషం. దీంతో మరో మూడేళ్ల పాటు హిమా కోహ్లీ జడ్జిగా పనిచేసే అవకాశం లభించింది.

# పాదయాత్రకు లభించని అనుమతి

మొదటిపేజి తరువాయి



ప్రారంభించనున్నారు. చార్మినార్ భాగ్యలక్ష్మీ దేవాలయం వద్ద ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగిస్తారు. నాలుగు విడతల్లో తెలంగాణ వ్యాప్తంగా బండి సంజయ్ పాదయాత్ర చేయనున్నారు. మొదట విడత పాదయాత్ర అక్టోబర్ 2న హుజురాబాద్‌లో ముగించేలా ప్రణాళిక ంటూపొందించారు.

# అంబాసిడర్‌గా సోనూసూద్

మొదటిపేజి తరువాయి



కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించడానికి సోనూసూద్‌జీ అంగీకరించారని కేజ్రీవాల్ వెల్లడించారు. ఈ సందర్భంగా సోనూసూద్ మాట్లాడారు. 'ఈ రోజు లక్షలాది మంది విద్యార్థులకు మార్గనిర్దేశం చేసే అవకాశం నాకు దక్కింది. ఇంతకంటే గొప్పసేవ మరొకటి లేదు. మేం కచ్చితంగా కలిసి పనిచేస్తాం. లాక్‌డౌన్ ప్రారంభమైనప్పటి నుంచి మేం ఎంతో మందిని కలుసుకున్నాం. అప్పుడే చదువు ఒక పెద్ద సమస్యగా ఉందని అర్థమైంది. పిల్లలకు సరైన మార్గనిర్దేశం చేయాల్సిన అవసరం ఉందని గ్రహించాం' అని ఆయన తెలిపారు.అలాగే రాజకీయాల్లో చేరిక గురించి ప్రశ్నించగా.."మీరు మంచిపనులు చేస్తున్నారు, రాజకీయాల్లో చేరండి' అని నాకు చాలామంది చెప్పారు. అందుకు తగ్గట్టే అవకాశాలూ వస్తున్నాయి. మంచిపని చేయడం కోసం వాటిలో చేరాల్సిన అవసరం లేదు. ఇప్పుడు నేను వాటి గురించి ఆలోచించడం లేదు. కేజ్రీవాల్‌జీతో జరిగిన సమావేశంలో కూడా ఆ ప్రస్తావన రాలేదని అన్నారు.

నేటిధాత్రి
# జిల్లాల అనుబంధం
శనివారం 28-08-2021

## ప్రజాస్వామ్య విలువలపై నమ్మకం లేని మంత్రి

➤మల్లారెడ్డికి మంత్రి పదవిలో కొనసాగే నైతిక హక్కులేదు

➤వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ



**డెస్క్,నేటిధాత్రి:** పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా, మంత్రి అనే ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడటం మల్లారెడ్డి అజ్ఞానానికి నిదర్శనం. విద్యాసంస్థలు నడుపుతున్న వ్యక్తి విద్యార్థులకు ఏం నేర్పుతున్నట్లు. ఇలాంటి బాధ్యత లేని వ్యక్తి మంత్రిగా ఉండటానికి ఒక్క క్షణం కూడా అర్హుడు కాదు. మల్లారెడ్డి భూదందాలు, బెదిరింపులు మేడ్చల్ ప్రాంతంలో సర్వసాధరణం. భూబకాసురుడిగా మారిన మంత్రి చేస్తున్న దందాలను ప్రశ్నించిన వారికి సమాధానం చెప్పకుండా చిల్లర వేషాలు, పిచ్చి చేష్టలతో ఎదురుదాడి చేయటం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం. దమ్ముంటే రేవంత్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పు. లేకుంటే రాబోయే రోజుల్లో మీకు, మీ కొమ్ముకాస్తున్న వారందరికి తగిన గుణపాఠం చెప్తాం. ఈ కార్యక్రమంలో అంకేశ్వరపు సురేందర్, బందెల భద్రయ్య, వాసుదేవ రెడ్డి, మల్లం కుమార్, చిన్న, ఆశం కళ్యాణ్, కోడిపాక గణేష్ ,ఏలూగురి రాజ్ కుమార్ , ఆర్షం అశోక్ ,వంశీ ,అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.

# పీవి నరసింహారావు ఒక కీర్తి శిఖరం

### రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు

**హనుమకొండ జిల్లా నేటిధాత్రి:** శుక్రవారం నాడు భారత మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు స్వగ్రామం అయిన వంగర గ్రామంలో పీవి నరసింహ రావు విజ్ఞాన వేదిక, పివి మ్యూజియంలకు ఘనంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి పంచాయతీ రాజ్ ,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, రాష్ట్ర ఆబ్కారీ, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, పీవీ నరసింహారావు శత జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ రాజ్యసభ సభ్యులు కే.కేశవరావు,రాజ్యసభ సభ్యులు,కెప్టెన్ లక్ష్మీ కాంతారావు, పీవీ కుమార్తె, ఎంఎల్సి సురభి వాణిదేవి,హుస్నాబాద్ శాసనసభ సభ్యులు సతీష్ కుమార్, పివి కుమారుడు ప్రభాకర్ రావు, పీవీ కుటుంబ సభ్యులు, ప్రజలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు మాట్లాడుతూ పీవీ నరసింహారావు దేశ ప్రతిష్ట ను ఇనుమడింప చేసిన మహోన్నత వ్యక్తి అని ప్రపంచం అబ్బురపడేలా దేశ కీర్తి ప్రతిష్టలు పెంచిన మహనీయుడు ఆని అన్నారు. పీవీ నరసింహారావు వ్యక్తులకు కాకుండా వ్యవస్థలను, సమాజాన్ని మేలు కోరి పని చేశారని అన్నారు. గత ప్రభుత్వాలు పీవీ నరసింహారావు ను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పివి దేశానికి





అందించిన సేవలను గుర్తు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ వ్యాప్తంగా ఆయన శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నదని అన్నారు. రాజకీయాలలో తనను ఎంతో ప్రోత్సహించేవారని ఆయన తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ మహిళలు ఆర్థికంగా బలపడాలని, వారికోసం ఎన్ని నిధులు అయినా ప్రభుత్వం ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. గ్రామంలో ని మహిళలు స్వయంగా ఎదగడానికి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందిస్తుందని, గ్రామాల్లో ఉన్న వనరులను వినియేగించుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ఆబ్కారీ, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..పీవీ బహుముఖ ప్రజ్ఞాశాలి అని, దక్షిణ భారతదేశం నుంచి తొలి ప్రధానమంత్రి అయ్యి మైనారిటీ ప్రభుత్వాన్ని ఐదేళ్ల పాటు సమర్దవంతంగా పరిపాలించిన గొప్ప వ్యక్తి పీవీ అన్నారు. పీవీ నడయాడిన వంగర లో ఆయన స్మృతి వనంను నిర్మిస్తున్న మని అన్నారు. పీవీ ఎంత ఎత్తుకు ఎదిగిన సొంత గ్రామం వంగరతో ఎనలేని బంధం ఉందని, ఆయన జ్ఞాపకాలను పదిలపరిచాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ స్మృతి వనాన్ని నాలుగు న్నర ఎకరాల్లో ఏడు కోట్ల రూపాయల నిర్మాణ వ్యయంతో నిర్మిస్తామని, సంవత్సరం లోపు పూర్తి చేస్తామని ఆయన అన్నారు. వంగర గ్రామాన్ని టూరిజం పరంగానూ అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. నెక్లెస్ రోడ్ కి పీవీ మార్గ్ అని పేరు పెట్టడం జరిగిందని అన్నారు. పేదలకు స్వయంగా తన భూమిని పంచిపెట్టిన మహనీయులు పీవీ అని ఆయన అన్నారు. పీవీ శతజయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ కే. కేశవరావు మాట్లాడుతూ.. రాష్ట్రంతో పాటు దేశ, విదేశాల్లో పీవీ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాం అని ఆయన అన్నారు. పీవీ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని గతేడాది సీఎం కేసీఆర్ నిర్ణయించారని ఆయన అన్నారు. ఈ ఏడాది కాలం పాటు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నమని ఆయన అన్నారు. ఆయన ఆధునిక భారత్ కు పునాదులు వేసిన రాజనీతిజ్ఞుడు అని, ప్రతి రంగం పై తనదైన ముద్ర వేసిన తెలంగాణ బిడ్డ పివి అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పీవి పేరుతో అనేక కార్యాక్రమాలను చేపట్టిందని ఆయన చరిత్ర కలకాలం నిలిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. పీవీ కుమార్తె, ఎమ్మెల్సీ సురభి వాణి దేవి మాట్లాడుతూ పీవీ సంతానం అంతా ఈ గ్రామంలో నే పుట్టారని,తాను ఇక్కడ గీసిన వాటర్ పేయింటింగ్స్ వాషింగ్టన్ లో ప్రదర్శించారని అన్నారు. ఎర్రకోటపై తొలిసారిగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన తెలుగు వ్యక్తి పివి అని ఆమె అన్నారు. మహిళలు స్వయంగా ఎదగాలనే లక్ష్యం తో మహిళా సంఘాలు కు చెక్కులను ఈ సందర్భంగా పంపిణీ చేయడం పంపిణీ శుభసూచికం అని అన్నారు. అనంతరం మంత్రులు భిమాదేవరపల్లి మండలంలోని స్వయం సహాయక సంఘాలకు 18 కోట్ల 8 లక్షల విలువ గల చెక్కులు, ఎల్కతుర్తి మండల మహిళా సంఘాలకు 16 కోట్ల 36 లక్షల వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాల చెక్కులు పంపిణీ చేశారు. దీనితోపాటు భిమాదేవరపల్లి, ఎల్కతుర్తి మండలం లబ్దిదారులకు కూడా కళ్యాణ లక్ష్మీ చెక్కుల ను పంపిణీ చేశారు. అనంతరం మంత్రులు పివి స్వగృహంలో నిర్మించిన పివి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టూరిజం చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, టూరిజం ఎండి మనోహర్, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, డిఆర్ఓ వాసు చంద్ర, డిపిఓ జగదీశ్వర్, భీమదేవరపల్లి జడ్పిటిసి రవి, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి ఎంపీపీలు జక్కుల అనిత, మేకల స్వప్న , భీమదేవరపల్లి ఎల్కతుర్తి తహసీల్దార్లు ఉమా దేవి, రవీందర్ రెడ్డి, భీమదేవరపల్లి ఎంపీడీవో భాస్కర్, వంగర సర్పంచ్ రజిత గోపాల్ రెడ్డి,ఎల్కతుర్తి పిఎస్ సిఎస్ చైర్మన్ రవీందర్, లేబర్ ఫెడరేషన్ డైరెక్టర్ భాగ్యలక్ష్మి, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్

### సిపిఆర్ఓ జిహెచ్ఎంసి ద్వారా జారీ

**హైదరాబాద్,నేటిధాత్రి:** చంచల్ గూడ సమీపంలోని పిల్లి గుడిసెలలో నిర్మించిన 288 డబుల్ బెడ్ రూం ఇళ్లను శనివారం నాడు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కె.తారకరామారావు ప్రారంభించనున్నారు. రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి, హెూం మంత్రి మహ్మూద్ అలీ, రాష్ట్ర పశుసంవర్థక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసి, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటి మోతె శ్రీలత శోభన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మహ్మద్ బిన్ అబ్దుల్ బలాల, ఎమ్మెల్సీలు అమీన్ ఉల్ జాఫ్రీ, మిర్జా ఉల్ అఫెంది, సురభి వాణిదేవి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరుకా నున్నారు. హైదరాబాద్ నగరాన్ని స్లమ్ లెస్ సిటీగా రూపొందించే భాగంగా గతంలో మురికివా డగా ఉన్న పిల్లి గుడిసెలు బస్తీలో రూ. 24.91 కోట్ల వ్యయంతో 9 అంతస్తుల్లో 28 8 డబుల్ బెడ్ రూం ఇళ్లను జిహెచ్ఎంసి నిర్మించింది. ఈ స్థలంలో గతంలో ఇరుకుగా ఉన్న పూరి గుడిసెలు, రేకుల గదులను తొలగించి ఈ డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించారు. ఒకటిన్నర ఎకరాలు ఉన్న ఈ స్థలంలో



నిర్మించిన 288 డబుల్ బెడ్ రూం ఇళ్లలో ఒకొక్క డబుల్ బెడ్ రూం 560 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించారు. మౌలిక సదుపాయాల కల్పనతో కలిపి ఒకొక్క డబుల్ బెడ్ రూం ఇంటిని రూ. 8.65 లక్షల వ్యయంతో నిర్మించారు. సిసి రోడ్లు, సీవరేజ్ లైన్లు, త్రాగునీటి కై సంపు నిర్మాణం, ఐదు లిఫ్ట్ ల ఏర్పాటు, విద్యుదీకరణలను చేపట్టారు. ఈ డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ ల నిర్వహణకు గాను 19 దుకాణాలు నిర్మించారు. చంచల్ గూడ ప్రధాన జంక్షన్ లో నిర్మించిన ఈ దుబల్ బెడ్ రూమ్ ఇళ్లు మార్కెట్ ఒకొక్కటి కనీసం రూ. 40 లక్షలకు పైగానే ఉంటుంది. ఈ స్థలంలో గతంలో నివాసం ఉన్న నిరుపేదలకు పూర్తిగా ఉచితంగానే ఈ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రభుత్వం అందిస్తుంది.

## విప్లవ యోధుడికి జోహార్లు

### కామ్రేడ్ కొమురయ్యకు అంతిమ వీడ్కోల

**గూడూర్,నేటిధాత్రి:** విప్లవ యోధుడు న్యూ డెమోక్రసీ మండల నాయకుడు ఎన్నో సంవత్సరాలుగా న్యూ డెమోక్రసీ లో పనిచేస్తూ పోరాటాలు చేసిన యోధుడు ఆంధ్రజ్యోతి విలేకరి తండ్రి గుర్రపు ఉప్పలయ్య అంతక్రియలు న్యూడెమోక్రసీ నాయకులు కార్యకర్తల నడుమ అంతిమ వీడ్కోలు జరిగింది ఆయన పార్థివ దేహాన్ని నివాళులు అర్పించిన నాయకులు పార్టీ కొరకు ఆయన చేసిన త్యాగాలను గుర్తు చేసుకొని కంటతడి పెట్టారు ఈ సందర్భంగా సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ చంద్రయ్య మాట్లాడుతూ 15 సంవత్సరాల న్యూ డెమోక్రసీ పార్టీ లో నేతగా ప్రజలకు అండదండగా ఉండేవాడని ఎన్నో పేద కుటుంబాలకు మేలు చేసిన ఆయన ఈరోజు లేకపోవడం ఎంతో బాధాకరం అనే విచారం వ్యక్తం చేశారు శ్రీ పార్టీ గొప్ప నాయకులు కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు అడుగుజాడల్లో నడుస్తూ ఆయన చేసిన పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతి విలేకరి ఏకాంబరం కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ఎండి రాష్ట్ర నాయకులు చంద్రయ్య పుణ్యం ప్రభాకర్ పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**తిరుపతి,నేటిధాత్రి:** తిరుపతి లో బిబీసీ సంక్షేమ సంఘం రాయలసీమ మహిళా అధ్యక్షురాలు ఏ .కృష్ణవేణి యాదవ్ ని గిరిజన నాయకత్వ ఐక్య వేదిక అధ్యక్షురాలు ఇందుమతి మరియు బీసీ, ఎస్సీ,ఎస్టీ సంఘం మహిళా నాయకురాలు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు ఈ సందర్భంగా కృష్ణవేణి యాదవ్ మాట్లాడుతూ మహిళలకు ఎటువంటి సమస్య వచ్చినా ఏ సమయంలో అయినా తనను సంప్రదించవచ్చని తెలియజేశారు వారి సమస్య పరిష్కారానికి పోరాడుతానని తెలిపారు

## హత్య కేసులో నలుగురికి జీవిత ఖైదు

**జగిత్యాల,నేటిధాత్రి:** హత్యకేసులో నలుగురికి జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి 20,000 రూపాయల జరిమాన విధిస్తూ II Addl.District sessions Judge సుదర్శన్ తీర్పు వెలువరించారు.కేసు వివరాల్లోకి వెళ్ళితే పెగడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన రాచకొండ బాపు రెడ్డి హత్య కేసులో తిరుమణి మోహన్ రెడ్డికి మరియు రాచకొండ గంగారెడ్డి కొన్ని సంవత్సరాలుగా పాత కక్షలు ఉండగా యొక్క పాత్ర కక్ష్యలను మనసులో పెట్టుకొని ఒక పథకం ప్రకారం నిందితులైన గంగారెడ్డి, నర్సయ్య, అంజిరెడ్డి ,,మహేష్, నరసింహారెడ్డి, పథకం ప్రకారం తేదీ 07.05.2012 రోజున ఉదయం 09:30 గంటలకు పొలం పనులు ముగించుకొని ఇంటికి వస్తుండగా దారి మధ్యలో తెల్ల రాళ్ళ బోరు బావి వద్ద కాపు కాసి మోహన్ రెడ్డిని పదునైన ఆయుధాలతో కొట్టగా రక్తపు మడుగులో ఉన్న మోహన్ రెడ్డి అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. తిరుమణి మోహన్ రెడ్డి భార్య అయినా శైలజ ఫిర్యాదు మేరకు పెగడపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగినది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులైన ఎ1-రాచకొండ గంగారెడ్డి, ఎ2-బొడిగే నర్సయ్య, ఎ3-రాచకొండ అంజి రెడ్డి ,ఎ4-పన్నాల మహేష్,ఎ5-తిరుమణ నరసింహ రెడ్డి లను కోర్టులో హాజరు పరచడం జరిగింది. కేస్ ను విచారించిన న్యాయమూర్తి శ్రీ సుదర్శన్ గారు నిందితుల కు జీవిత ఖైదు పాటు తో ఒక్కొక్కరికి 20,000/- రూపాయల చొప్పున 80,000 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఐదుగురి నిందితుల్లో ఎ3-రాచకొండ అంజి రెడ్డి చనిపోవడం జరిగింది. ఈ యొక్క కేస్లో అడిషనల.పీపీగా శ్రీవాణి , ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్గా మహేందర్ ,(డిఎస్పి), కోర్ట్ కానిస్టేబుల్ సాగర్, మరియు సిఎమ్ఎస్ కానిస్టేబుల్ కిరణ్ లు నిందితుల కి శిక్ష పడడం లో కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్ లో నిందితు లకు శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పోలీసు అధికారుల ను జిల్లా ఎస్పీ శ్రీమతి సింధుశర్మ ఐపిఎస్ అభినందించారు.

## ఇల్లందకుంట ఫీల్డ్ అసిస్టెంట్ల ఆందోళన

**కరీంనగర్ జిల్లా,జమ్మికుంట, నేటిధాత్రి:** ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు శుక్రవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఇందిరశోభన్ ఉపాధి భరోస యాత్రను చేపట్టగా.. కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరైనారు. యాత్రకు ఎలాంటి అనుమతి లేదంటూ... ఇందిరశోభన్ ను పోలీసులు అరెస్టు చేయగా.. అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆందోళన చేపట్టగా....



సదరు ఆందోళనకారులకు, క్షేత్ర సహాయకులకు కరీంనగర్ మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్, భాజపా నాయకురాలు తుల ఉమ వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం కొత్త ఉద్యోగాల నియామకాలు చేపట్టడం మానీ.. ఉన్న ఉద్యోగస్తులను తొలగించడం హేయమైన చర్య అన్నారు. తక్షణమే ఉపాధి హామీ క్షేత్ర సహాయకులను ఉద్యోగంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్య పరిష్కారం అయ్యేంత వరకు వారికి మద్దతుగా ఉంటామన్నారు.

## గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**డెస్క్,నేటిధాత్రి:** కట్టంగూరు మండలంలోని పందెనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ యుప్పిడి యాదయ్య నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు..

## పామాయిల్ పంట వేయండి - అధిక దిగుబడి పొందండి

**పర్వతగిరి,నేటిదాత్రి:** వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండలంలో శుక్రవారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని రైతులకు పామాయిల్ సాగు పంటపై అవగాహన కార్యక్రమం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యాతిధిగా ఉద్యాన శాఖ అధికారి శంకర్,వ్యవసాయ శాఖ అధికారి రాంబాబు,అయిల్ ఇండస్ట్రీ రామ్ చరణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉదేశించి రామ్ చరణ్,సీఈఓ రాంబాబు మాట్లాడుతూ,ఆయిల్ ఫామ్ పంట సాగు,నర్సరీ వివరాలు,మొక్కలు నాటడం,నాటిన తరువాత వాటికి తీసుకోవలసిన జాగ్రత్తలు,గ్రామ అభివృద్ధి గురించి వివరించారు. అదేవిధంగా పామాయిల్ పంట సాగు,గెలలు రాగానే వాటిని ఎలా కొయ్యలో,మరియు వాటిని కంపెనీ వారికి ఏ విధంగా అందచేయలో వివరించారు. ఉద్యాన శాఖ అధికారి శంకర్ మాట్లాడుతూ,పామాయిల్ గెలలు కోయడం,సేంద్రియ ఎరువుల వాడకం, నేలల సాంద్రత,అంతర్గత పంటలు,సూక్ష్మ స్వేద పద్ధతులు,అదేవిధంగా పామాయిల్ గెలల ధర నిర్ణయించుట, వంటి కార్యక్రమాల గురించి వివరించారు,ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి టి.ప్రశాంత్ కుమార్,మాట్లాడుతూ పామాయిల్ పంట గురించి వాటి సాగు విధానం గురించి తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మండల



ప్రజా పరిషత్ అధ్యక్షులు లునవత్ కమల పంతులు,ఎంపీటీసీ మాడుగుల రాజు,బొట్ల మహేంద్ర,ఏనుమముల మార్కెట్ డైరెక్టర్ పట్టపురం ఏకాంతం,రతన్ రావు,క్షేత్ర స్థాయి సిబ్బంది దేవేందర్ ,రిషి,దేవరాజ్,అఖిల్ మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాజేష్ గౌడ్

**జగిత్యాల,నేటిధాత్రి:** సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గుడాల రాజేష్ గౌడ్ ను నియమిస్తూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంపు నూరి మల్లేశం గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాదులో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాజేష్ గౌడ్ను రాష్ట్ర ఉపాధ్యక్షుడితో పాటు రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించామని ఆయన తెలిపారు. రాజేష్ గౌడ్ గతంలో జిల్లా అధ్యక్షుడిగా చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించా మని తెలిపారు. గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ సంఘం పటిష్టతకు కృషి చేయాలని రాజేశ్ గౌడ్కు సూచించారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం గౌడ్ కు ఇతర కార్యవర్గ సభ్యులకు రాజేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.




www.netidhatri.com
నేటిధాత్రి
Webportal
You Tube
జర్నలిస్టులకు
ఆహ్వానం
నిజాల నిప్పు కణం–
వాస్తవాల దృశ్య రూపం
'నేటిధాత్రి' టీవీలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా
అన్ని ప్రాంతాల నుంచి విలేకరులు కావలెను.
జర్నలిజం మీద ఆసక్తి, అనుభవజ్ఞులైన వారు
సంప్రదించగలరు
కట్టా రాఘవేంద్రరావు
సీఈవో-నేటిధాత్రి టీవీ
8297779999, 9908658888

# తల వంచేది లేదు..!
# తిరిగి చూసేదిలేదు..!

## నిఖార్సైన వార్తల ప్రయాణంలో ప్రజల పక్షాన ఇక మునుముందుకే...

www.netidhatri.com

నిఖార్సయిన వార్తల నిజరూపం

నేటిధాత్రి

Webportal You Tube

త్వరలో..

## ఇక మన నేటిధాత్రి 24X7 యూట్యూబ్‌లో లైవ్ వీక్షించవచ్చు

## రెండు తెలుగు రాష్ట్రాల్లో...

అన్ని జిల్లా కేంద్రాల నుండి మరియు మండలాల వారిగా నేటిధాత్రి లో పని చేయుటకు అనుభవం కలిగిన రిపోర్టర్‌లు కావలెను.

మీ పూర్తి వివరాలతో ధరఖాస్తు ఈ క్రింది మెయిల్ ఐడికి పంపిచగలరు.



**KATTA RAGHAVENDAR RAO**
Chairman & Managing Director

# NETIDHATRI
TELUGU DAILY NEWS PAPER

## SHAKTI TELIVISION BROADCASTING INDIA PVT. LTD.,

Head Office :- Plot No. B-105, Varad Vinayak CHS, Sector - 50, Seawoods, Nerul West, Navi Mumbai, Tal-Nerul (Thane-Zone) - 400706.

Branch Office :- Somajiguda, Khairathabad Circle, Hyderabad
Cell : 8297779999, 9908658888

# hrnetidhatri@gmail.com

# మీ ఆహార ప్రణాళికలో ఆమ్లస్థాయిలు అధికంగాగల ఆహారాలను తగ్గించడం ఎలా?



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మీరు ఆమ్ల సంబంధిత(ఎసిడిక్) ఆరోగ్య సమస్యలకు గురైనట్లయితే, ఆమ్లత్వం మరియు ఇతర జీర్ణ సంబంధిత సమస్యలను కలిగించే ఆహారపదార్థాల నుండి విముక్తి పొందడం అవసరం. మీ ఆహారంలో మార్పులు చేయడం ద్వారా ఆమ్లత్వం హెచ్చుతగ్గులను క్రమబద్దీకరించగలుగుతుంది.కానీ ఆహార ప్రణాళికలో ఆమ్లఘాడత అధికంగా గల ఆహారాలను గుర్తించడం కీలకమైన అంశం. ఆమ్ల–గాఢత అధికంగా కలిగిన ఆహార పదార్థాల గురించి తెలుసుకునే క్రమంలో భాగంగా, ముందుగా %జూ౧% విలువలను పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. %జూ౧% విలువ 0 అయినప్పుడు, అధిక ఆమ్లస్థాయిని సూచిస్తుంది. %జూ౧% విలువ 7 అనేది తటస్థ సమానంగా ఉంటుంది, అయితే %జూ౧% విలువ 14గా ఉన్న ఎడల, అది ఆల్కలీన్ స్థాయిలను సూచిస్తుంది.ఆమ్ల–ఘాడత కలిగిన ఆహారాలు అనగా ఏమిటి?4.6 లేదా అంతకన్నా తక్కువ %జూ౧% విలువ కలిగి ఉన్న ఆహారాలను సహజంగానే ఆమ్ల స్థాయిగల ఆహార పదార్థాలుగా భావిస్తారు. సాధారణంగా, సిట్రస్ పండ్లు తక్కువ %జూ౧% విలువను కలిగివుంటాయి. క్రమంగా ఆమ్లస్థాయిలు కలిగిన పదార్థాలుగా భావిస్తారు. మన శరీరానికి 0 నుండి14 వరకు %జూ౧% స్థాయిలను నియంత్రించే స్వభావం ఉంటుంది. %జూ౧% విలువలు 7.35 నుండి 7.45 వరకు ఉన్న "ఆల్కలీన్" స్థాయిలు మానవ ఆరోగ్యానికి ఉత్తమమైనదిగా భావించబడుతుంది. అధిక పీహెచ్ స్థాయిలు ఆల్కలోసిస్(శరీరంలో ఆమ్లస్థాయిల పెరుగుదల) సమస్యకు కారణమవుతుంది. క్రమంగా, ఇది గందరగోళం, కండరాలు మెలితిరగడం మరియు వికారం వంటి ఆరోగ్య సమస్యలకు సైతం దారితీస్తుంది. మరోవైపు, ఆమ్లోసిస్ శ్వాసతగ్గడానికి, తలనొప్పి మరియు అలసటకు కారణంగా మారే అవకాశాలు ఉన్నాయి.మీ శరీరానికి ఎసిడిక్ ఆహారాల వలన కలిగే సమస్యలు ఏమిటి?"యాసిడ్–యాష్" అని ఒక అభిప్రాయం గురించి నిపుణులు చర్చిస్తున్నారు కూడా. మన శరీరంలో జీవక్రియలు జరిగినప్పుడు, మిగిలిపోయిన రసాయనిక అవశేషాలను "యాష్(బూడిద)"గా పిలవబడుతుంది. ఈ అవశేషాలు శరీరంలోని ద్రవాలతో మిళితం అయినప్పుడు, క్రమంగా శరీరంలో వివిధరకాల ప్రతిచర్యలకు కారణమవుతుంది, ఇది అధిక ఆమ్ల గాఢత లేదా ఆల్కలీన్ వలె మారుస్తుంది.ఆమ్ల ఘాడత ఏర్పడే పదార్థాలను కలిగి ఉన్న ఆహారాలు, రక్తాన్ని తక్కువ %జూ౧% విలువకు గురిచేస్తాయి. క్రమంగా శరీరంలో ఆమ్లస్థాయిలు హెచ్చుమీరుతాయి. అంతేకాకుండా శరీరంలో అత్యంత అవసరమైన ఆల్కలీన్ నిక్షేపాలు, ఉదాహరణకు కాల్షియం నిక్షేపాలను తగ్గించడంలో కూడా ఇది ప్రభావాన్ని కలిగి ఉంటుంది. మరియు ఈ పోషకాలన్నీ మూత్రం ద్వారా విసర్జించబడుతాయి.దీర్ఘకాలికంగా ఈ ఆహారాలను తీసుకోవడం కారణంగా శరీరంలో ఎముకలలో ఖనిజ–నష్టానికి కారణమవుతుంది. క్రమంగా బోలు ఎముకల వ్యాధి(ఆస్టియోపొరాసిస్) వంటి ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చు. అధిక ఆమ్ల గాఢత కలిగిన ఆహారాన్ని తీసుకోవడం తగ్గించడం ద్వారా మూత్రపిండాలలో రాళ్ళను నివారించడం మరియు యాసిడ్ రిఫ్లక్స్ సమస్యల లక్షణాలు తగ్గడం జరుగుతుంది.అధిక ఆమ్ల ఘాడత కలిగిన ఆహార పదార్థాలు మరియు వాటి %జూ౧% విలువలు:అధిక ఆమ్లస్థాయి కలిగిన ఆహారాలను వీలైనంత తక్కువగా తీసుకోవాలి, లేదా మానివేయాలని ఆహార నిపుణులు సూచిస్తుంటారు. యాసిడ్ రిఫ్లక్స్ వంటి జీర్ణ సంబంధిత రుగ్మతలను వేగవంతం చేయగల లక్షణాలు ఈ ఆహార పదార్థాలకు ఉన్నాయి. %+జు=ణ% మరియు యాసిడ్ రిఫ్లక్స్ సమస్యను ప్రేరేపించే ఆహారాల జాబితా ఇక్కడ పొందుపరచబడి ఉన్నది. ఈ ఆహార పదార్థాలు 4.6 కన్నా తక్కువ %జూ౧% స్థాయిలను కలిగి ఉంటాయి్న చక్కెర్న ఫిష్న నిల్వ చేసిన ఆహారాల్ను ధాన్యాల్ను కొన్ని పాల ఉత్పత్తుల్ను టర్కీ, బీఫ్ వంటి మాంసాల్ను సోడా, తీయని పానీయాల్ను హై–ప్రోటీన్ ఆహారాలుకొన్ని పండ్లు మరియు పండ్లరసాలు కూడా అధిక ఆమ్లస్థాయిలను కలిగి ఉంటాయి. ముఖ్యంగా, సిట్రస్ పండ్లు తక్కువ పిహెచ్ విలువలను కలిగి ఉన్నందున అధిక ఆమ్లస్థాయిలను కలిగి ఉంటాయి్న లైమ్స్ (%జూ౧%:2 నుండి 2.8)్న బ్లూబెర్రీస్ (%జూ౧%:3.12 నుండి 3.33)్న యాపిల్స్ (%జూ౧%:3.30 నుండి 4)్న నిమ్మరసం (%జూ౧%:2 నుండి 2.6)్న ద్రాక్ష (%జూ౧%:2.90 నుండి 3.82)్న దానిమ్మ (%జూ౧%:2.93 నుండి 3.20)్న పైనాపిల్ (%జూ౧%:3.20 నుండి 4)్న పీచెస్ (%జూ౧%:3.30 నుండి 4.05)్న నారింజ (%జూ౧%:3.69 నుండి 4.34)కూరగాయలలో, సాధారణంగా ఆమ్ల గాఢత తక్కువగా ఉంటుంది. అధిక పాస్ఫరస్(భాస్వరం) గల పానీయాలైన బీర్ లేదా హాట్ చాక్లెట్ వంటి వాటిని అసిడిక్ పానీయాలుగా పేర్కొనబడ్డాయి. మద్యం పరంగా, రెడ్ వైన్ లేదా వైట్ వైన్ వంటి పానీయాలలో తక్కువ భాస్వరం ఉంటుంది.

ఈ అధిక ఆమ్ల గాఢత కలిగిన ఆహారాలను నివారించడం ద్వారా ఆరోగ్యం తిరిగి సాధారణ స్థితికి వస్తుంది.మీ ఆహారప్రణాళికలో ఆమ్లస్థాయిలు అధికంగా గల ఆహారాలను ఎలా పరిమితం చేయాలి?తక్కువ ఆమ్లస్థాయిలు కలిగిన ఆహారాలు మరియు వాటి %జూ౧% విలువలు:ఆల్కలీన్ లేదా తక్కువ ఆమ్లస్థాయిల ఆహారాలు, కండరాల సమస్యలను తగ్గిస్తుంది. చురుకుదనానికి మరియు తెలివితేటలు పెరగడానికి దోహదం చేయవచ్చు కూడా.ఆల్కలీన్(లేదా)ఆహారప్రణాళికలో తక్కువ ఆమ్ల–గాఢత కలిగిన ఆహారాల జాబితా:్న సోయ, టోఫ్న దాదాపు అన్నిరకాల కూరగాయల్ను బీన్స్ మరియు కాయధాన్యాల్ను ముడి పాలు మరియు పెరుగు లేదా యోగర్ట్న హెర్బల్ టీల్ను మిల్లెట్న మూలికలు మరియు సుగంధ ద్రవ్యాలు (ఆవాలు, ఉప్పు మరియు జాజికాయ మినహాయించి)్న ఆలివ్ నూనె అవోకాడోస్, తృణ ధాన్యాలు మరియు డ్రైఫ్రూట్స్మీ ఆరోగ్యానికి సరిపడే %జూ౧% స్థాయిలు కలిగిన కూరగాయల జాబితా ఇక్కడ పొందుబరచబడి ఉన్నాయి:్న బ్రొకోలీ (%జూ౧%: 6.30 నుండి 6.85)్న పుట్టగొడుగులు (%జూ౧%: 6 నుండి 6.70)్న క్యాబేజీ (%జూ౧%: 5.20 నుండి 6.80)్న దుంపలు (%జూ౧%: 5.30 నుండి 6.60)్న మొక్కజొన్న 5.90 నుండి 7.50)మీ ఆహారంలో అధిక ఆమ్లగాఢత కలిగిన ఆహారాన్ని ఎలా పరిమితం చేయాలి :ఆల్కలీన్ ప్రణాళిక ఎలా సహాయం చేస్తుంది?ఆల్కలీన్ ఆహారప్రణాళిక గురించిన కొంత అవగాహన కలిగి ఉండడం మేలు. మీరు తీసుకునే ఆహారం మరియు దాని %జూ౧% విలువలు, మీ శరీరం యొక్క %జూ౧% విలువలపై ప్రభావాన్ని కలిగి ఉంటాయని ఎన్నటికీ మరచిపోరాదు. మీ ఆహారప్రణాళికలో భాగంగా తీసుకునే ఆహారాల %జూ౧% విలువపై ఆధారపడి, మీ శరీరం సానుకూల లేదా ప్రతికూల ప్రభావాలకు గురికాగలదు.ఆల్కలీన్ ఆహారప్రణాళికను సిఫార్సు చేస్తున్న పోషకాహార నిపుణుల వెనుక అంతరార్థం ఈ విధంగా ఉంది: యాసిడ్–ఫార్మింగ్ ఆహారాలకు బదులుగా ఆల్కలీన్ పదార్థాలను భర్తీ చేయడం ద్వారా, ఆరోగ్యం మెరుగవుతుంది. అధిక ఆమ్ల గాఢత కలిగిన ఆహారాలను తీసుకోవడం ద్వారా, శరీరంలో ఆమ్ల తత్వాలు పేరుకుని పోతాయి. క్రమంగా, యాసిడ్ – రిఫ్లక్స్ వంటి సమస్యలు అధికమవుతాయి. కావున వీటికి బదులుగా ఆల్కలీన్ సంబంధిత ఆహార పదార్థాలను తీసుకొనవలసినదిగా సూచిస్తున్నారు.

మరోవైపు, ఆల్కలీన్ సంబంధిత ఆహారాలు తీసుకోవడం ద్వారా, మీ శరీరం కూడా ఆల్కలీన్ అవుతుంది. మీ శరీరాన్ని రిఫ్రెష్ చేయాలని భావిస్తున్న ఎడల, కనీసం 30 రోజుల పాటు ఆల్కలీన్ సంబంధిత ఆహార ప్రణాళికను తీసుకొనవలసి ఉంటుంది.

# షాకింగ్ రాత్రి భోజనం తరువాత పండ్లు తినడం హానికరం !

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): ఫ్రూట్స్ లో ఉండే విటమిన్స్ వల్ల వాటిని తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది అని వైద్యులు సలహా ఇస్తున్న నేపధ్యంలో రాత్రి భోజనం తరువాత మనం తీసుకుని ఫ్రూట్స్ వలన మన ఆరోగ్యానికి అనుకోని సమస్యలు ఏర్పడతాయి అని వస్తున్న పరిశోధన ఫలితాలు అందర్నీ ఆశ్చర్య పరుస్తున్నాయి.పండ్లు తనడం మంచిదే అయినా ఆ పండ్లను ఎప్పుడుపడితే అప్పుడు తినకూడదు అని వైద్యులు చెపుతున్నారు. ముఖ్యంగా ఈ ఫ్రూట్స్ ను రాత్రి భోజనం తరువాత తినే అలవాటు చాలామందికి ఉంటుంది. అయితే ఈ అలవాటు ఏ మాత్రం మంచిది కాదు అని అంటున్నారు.ఫ్రూట్స్ ను ఉదయం బ్రేక్ ఫాస్ట్ తో అదేవిధంగా లంచ్ తో కలిపి తీసుకోవడం మంచిదే అయినా ముఖ్యంగా మధ్యాహ్న భోజనానికి ముందు ఒక గంట ముందుగా ఈ ఫ్రూట్స్ ను తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుందని హెల్త్ ఎక్స్ పర్ట్స్ చెపుతున్నారు. అయితే ఈ ఫ్రూట్స్ ను విడిగా తినకుండా జ్యూస్ గా మార్చుకుని తీసుకోవడం వల్ల మరింత మేలు జరుగుతుందని డైటీషియన్స్ చెపుతున్నారు.మనం ఆకలితో ఉన్నప్పుడు లేదా అలసటగా అనిపించినప్పుడు ఫ్రూట్స్ తీసుకుంటే ఫ్రక్టోజ్ శరీరంలోకి వెళ్లి గ్లూకోజుగా మారుతుంది అది తక్షణ శక్తినిస్తుంది. కానీ రాత్రిపూట పడుకునే ముందు ఇలా ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల డైజెస్ట్ అవ్వడానికి ఇబ్బంది ఏర్పడి గ్యాస్ట్రిక్ సమస్యలు వచ్చే ఆస్కారం ఉంది అని అంటున్నారు.అందువలనే నిద్రపోవడానికి ముందు పండ్లు తీసుకోకూడదని



నిపుణులు చెబుతున్నారు. వారాంతాలలో అల్పాహారానికి బదులుగా ఎక్కువగా పండ్లు తింటే మరింత ఆరోగ్య%శీ%గా ఉంటారని డైటీషి యన్స్ చెపుతున్నారు. ముఖ్యంగా యాపిల్ బొప్పాయి వంటి పిండి పదార్థాలు ఎక్కువగా ఉండే ఫ్రూట్స్ ను ఎంత వీలైతే అన్ని తీసుకువడం ఆరోగ్యానికి అన్ని విధాల ఎంతో శ్రేయస్కరం అని డాక్టర్ల సలహా ఇస్తున్నారు...

# బొప్పాయి ఆకులతో ఆరోగ్యం !

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): బొప్పాయి పండు ముక్కలను తినడం వల్ల మనకు కలిగే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు అందరికీ తెలిసినవే. అయితే కేవలం బొప్పాయి పండు ద్వారా మాత్రమే కాదు బొప్పాయి ఆకుల వల్ల కూడ ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని లేటెస్ట్ అధ్యయనాలు చెపుతున్నాయి.. బొప్పాయి ఆకుల గుజ్జు తలకు రాసుకోవడం వల్ల వెంట్రుకలు బాగా పెరుగుతాయి. నేచురల్ కండిషనర్గా పనిచేస్తూ మన జుట్టును కాంతివంతంగాచేయడంలో ఈబొప్పాయి ఆకులు ఎంతగానో సహకరిస్తాయి.బొప్పాయి ఆకుల్లో పపైన్ కైమోపపైన్ లాంటి ఎంజైములు ఉన్నాయి. అందువల్ల బొప్పాయి ఆకులతో చేసిన జ్యూసు తాగితే శరీరంలో ప్లేట్లెట్ల సంఖ్య పెరుగుతుందిఅని లేటెస్ట్ అధ్యయనాలు తెలియచేస్తున్నాయి. అందువల్లనే డెంగ్యూ సోకిన వారికి ఈ జ్యూస్ తాగిస్తారు. అంతే కాదు బొప్పాయి ఆకుల్లో యాంటీ మలేరియా గుణాలున్నాయి. వీటిలోని యాక్టోజెనిన్ విషజ్వరాలు రాకుండా కాపాడుతుంది.అదేవిధంగా మన కాలేయాన్ని శుభ్రం చేయడంలో క్లీనింగ్ ఏజెంటుగాబొప్పాయి ఆకులు పనిచేస్తాయని వైద్యులు కూడ అంగీకరిస్తున్నారు. లివర్ సిరోసిస్, ఇతర కాలేయ జబ్బుల్ని నివారించే గుణాలు బొప్పాయి ఆకుల్లో ఉన్నాయి. అదేవిధంగా ఈ ఆకులతో చేసిన జ్యూస్ను కొద్ది పరిమాణంలో తీసుకోవడం వల్ల జీర్ణక్రియ బాగా జరగడమే కాకుండా మలబద్ధకం కూడా తగ్గుతుంది.దీనికితోడు



బొప్పాయి ఆకుల్లోని యాంటి ఇన్ఫ్లమేటరీ గుణాలు పేగులోని పొట్టలోని మంటను తగ్గిస్తాయి.

బొప్పాయి ఆకుల జ్యూసు పెప్టిక్ అల్సర్లను తగ్గించడంలో కూడ విని యోగిస్తున్నారు. ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులకు బొప్పాయి ఆకులు మేలు చేస్తాయి. ఇవి శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తిని క్రమబద్ధీకరిస్తాయి. బొప్పాయి ఆకులలోని యాంటాక్సిడెంట్లు కిడ్నీ దెబ్బతినకుండా కాపాడడంతో పాటు ఫ్యాటీ లివర్ సమస్యను నివారిస్తాయి అని వైద్యులు కూడ అంగీకరిస్తున్నారు. ఇలా ఎన్నో ప్రయోజనాలు ఉన్న బోపాయి ఆకులను సక్రమంగా విని యోగించు కోగలిగితే అందరికీ ఆరోగ్యం సిద్ధిస్తుంది.

# ఆకుపచ్చని పండ్లు మరియు కూరగాయలు తీసుకోవడం వలన కలిగే అద్భుతమైన ప్రయోజనాలు



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మన తల్లిదండ్రుల నుండి మరియు పెద్దలనుండి మనం, ఆకుపచ్చ కూరగాయలను తీసుకోవడం మూలంగా మన ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఇదివరకే తెలుసుకున్నాము మరియు అది పచ్చినిజం కూడా. ఆకుపచ్చని పండ్లు మరియు కూరగాయలు వాటి రంగును క్లోరోఫిల్ అనే వర్ణద్రవ్యం నుండి పొందుతాయి.

క్లోరోఫిల్ మన శరీరాన్ని పరమాణువులు, సెల్యులార్ స్థాయిలలో పునరుద్ధరించేందుకు మరియు శరీరాన్ని విషతుల్య రసాయనాల నుండి శుభ్రపరచడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. మరియు సంక్రమణ రోగాలతో, రోగనిరోధక వ్యవస్థ జరిపే పోరాటంలో సహాయపడుతుంది. అంతేకాకుండా జీర్ణక్రియలు మెరుగుపడడంలో, రోగనిరోధకవ్యవస్థ పెరగడంలో మరియు ఆరోగ్యకర రక్తప్రసరణలో కీలకపాత్ర పోషిస్తుంది.ఆకుపచ్చని ఆహారాలు మీ ఆరోగ్యాన్ని పునరుజ్జీవింపచేసే ఫైటోన్యూట్రియ%శీ%ట్స్ , ఫైబర్ మరియు నీటితో కూడిన మంచి వనరులుగా ఉన్నాయని అనేక పరిశోధనలు తేల్చాయి కూడా. ఇక్కడ అనేకములైన ఆకుపచ్చ పండ్లు మరియు కూరగాయలను పొందుపరచబడి ఉన్నాయి.ఆకుపచ్చ పండ్ల జాబితా:్న అవకాడొల్ను గ్రీన్ యాపిల్న్న ఆకుపచ్చ ద్రాక్ష్న గ్రీన్ పియర్న్న హనీడ్యూ పుచ్చకాయల్ను కివి పండ్ల్న లైమ్న్న ఆకుపచ్చ మామిడ్న కస్టర్డ్ ఆపిల్న జామపండ్ల్న గూస్ బెర్రీస్న స్టార్ ఫ్రూట్స్న ఆకుపచ్చ రేగుపండ్లు(కొండరేగులు)్న గ్రీన్ ఆలీవ్స్ఆకుపచ్చ కూరగాయల జాబితా :్న అరుగుల్న బోక్ చోయ్న బ్రొకల్నీ కొల్లార్డ్ గ్రీన్న బ్రోకోలిన్ని బ్రోకలీ రాబ్నే పాలకూర్న కూరాక్ను కాల్నే స్పినాచ్(పాలకూర)్న మస్టర్డ్(ఆవాలు) ఆకుల్ను రొమైన్ లెట్యూస్న వాటర్క్రెస్న బచ్చలి కూర్న టర్నిప్ గ్రీన్న క్యాబేజీన బీట్ గ్రీన్న ఆకుపచ్చని చిక్కుళ్ను గ్రీన్ పీస్న బెండకాయ(ఓక్రా)్న అర్టిచొక్న ఆకుకూరల్న కొత్తిమీర, పార్స్లీ, పుదీనా, మరియు సెలరీ ఆకుల్ను ఆస్పరాగస్న మొలకెత్తిన బ్రస్సెల్స్న గ్రీన్ కాప్సికర్న పచ్చి మిరపకాయ్న జుచ్చిన్ని దోసకాయ్న స్ప్రింగ్ ఆనియన్ఆకుపచ్చని పండ్లు మరియు కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలి, ఎందుకని?ఆకుపచ్చని పండ్లు మరియు కూరగాయలలో క్లోరోఫిల్, ఫైబర్, ల్యూటేన్, జియాక్సాంథిన్, కాల్షియం, ఫోలేట్, విటమిన్–సి మరియు బీటాకెరోటిన్ ఉంటాయి. ఈకూరగాయలలో కనిపించే పోషకాలు క్యాన్సర్ వ్యతిరేకంగా పోరాడడమే కాకుండా, రక్తపోటు క్రమబద్దీకరించడంలో, చెడుకొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, ఆహారాన్ని జీర్ణం చేయడంలో, రెటీనా ఆరోగ్యం మెరుగుపరచడంలో మరియు ద ృష్టి సంబందిత సమస్యలను తగ్గించడంలో, హానికరమైన ఫ్రీరాడికల్స్ తో పోరాడటంలో మరియు రోగనిరోధకవ్యవస్థను పెంచడంలో ఎంతగానో సహాయం చేస్తాయి.ఆకుపచ్చ కూరగాయలు మరియు పండ్లు తినడం వలన కలిగే అద్భుత ప్రయోజనాలు: 1.చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది:ధమనుల గోడలలో ఎల్.డి.ఎల్ చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పేరుకుని పోవడం కారణంగా గుండెపోటు మరియు స్ట్రోక్ సమస్యలకు దారితీస్తుంది.

మీ కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడానికి, అవకాడోస్, ఆలీవ్, ఆకుపచ్చ బఠాణీలు, ద్రాక్ష మొదలైన ఆకుపచ్చ ఆహారపదార్థాల వినియోగం ఎంతగానో సహాయపడుతుంది. ఎందుకంటే అవి మోనోసాచురేటేడ్ కొవ్వు ఆమ్లాలను మరియు ఫైబర్ నిక్షేపాలను అధికంగా కలిగి ఉన్న కారణాన చెడు కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడగలవు కాబట్టి. 2. క్యాన్సర్ నిరోధిస్తుంది:అనేక అధ్యయనాలు, ఆకుపచ్చ కూరగాయలు మరియు పండ్లు అధికంగా ఉన్న ఆహారప్రణాళిక అవలంబించడం ద్వారా క్యాన్సర్ వంటి సమస్యలను సైతం అడ్డుకోవచ్చని వెల్లడించాయి. ఈ ఆహారాలు, అనామ్లజనకాలు, కెరోటినాయిడ్స్ మరియు ఫ్లేవనోయిడ్స్ వంటి ఫైటోన్యూట్రియంట్స్ నిక్షేపాలను కలిగి ఉంటాయి. ఇవి కడుపు క్యాన్సర్, పెద్దప్రేగు కాన్సర్, చర్మ క్యాన్సర్ మరియు రొమ్ము క్యాన్సర్ వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడగలిగే లక్షణాలను కలిగి ఉంటాయి. ఈ ఫైటోన్యూట్రియంట్స్ అవకాడొలు, ఆలివ్స్, ఆకుపచ్చ ఆపిల్స్, పాలకూర, కాలే, మొదలైన వాటిలో ఎక్కువగా ఉంటాయి. 3. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందిఆకుపచ్చని ఆకుకూరలు తినడం వల్ల మీకళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడంలో సహాయపడుతుంది. బచ్చలికూర, కాలే, కివి ఫ్రూట్స్, ద్రాక్ష మరియు గుమ్మడికాయలలో ప్రధానంగా ల్యూటేన్ మరియు జియాక్సాంథిన్ అనే ముఖ్యమైన కెరోటినాయిడ్స్ నిక్షేపాలను కలిగి ఉంటాయి. ఈ సమ్మేళనాలు కంటిలో ఉండే "మాకులా" రక్షణకవచంగా పనిచేస్తుంది, మరియు బ్లూ–లైట్ నుండి ఎదురయ్యే దుష్ప్రభావాలను సైతం నివారించగలదు. కంటిశుక్లాలు రాకుండా నిరోధిస్తుంది. ౨: 4. జీర్ణశక్తికి మంచిదిమీ శరీరంలో జీర్ణక్రియలను పెంచడంద్వారా ఆహారాన్ని పోషించటానికి సహాయపడుతుంది,

శరీరంలో శక్తిస్థాయిలను నిర్వహించుటకు, కణాల వృద్ధి మరియు కణజాల మరమ్మత్తుకు సహాయపడుతుంది. జీర్ణవ్యవస్థ యొక్క ఉత్తమ పనితీరును ప్రోత్సహించే క్రమంలో, ఆర్టిచోక్స్, ఆపిల్స్, బ్రొకోలీ, గ్రీన్–బీన్స్, బటానీ మరియు టర్నిప్–గ్రీన్స్ వంటి అధిక ఫైబర్ ఆహారాలను ఆహారప్రణాళికలో చేర్చుకోవడం శ్రేయస్కరం. ఈ ఆకుపచ్చ కూరగాయలు, పండ్లలోని అధిక ఫైబర్ ప్రేగులలో అదనపు నీటిని సంగ్రహించడమే కాకుండా, ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది మరియు ప్రేగుల పనితీరును మెరుగుపరుస్తుంది. 5.జీవక్రియలను మెరుగుపరుస్తుందిజీవ క్రియలు పెరగడం అధిక బరువును తగ్గించడంలో సహాయం చేస్తుంది. పచ్చిమిరపకాయలు, మిరియాలు, అవకాడో, బచ్చలికూర వంటి ఆకుపచ్చని ఆహారపదార్థాలు, జీవక్రియలను మెరుగుపరుస్తాయి. జీవక్రియలు మెరుగుపడడంలో దోహదం చేసే అత్యంత ముఖ్యమైన పోషకంగా విటమిన్–బి ఉంటుంది. 6. మెదడు పనితీరును ప్రోత్సహిస్తుందిబ్రొకోలీ, ఆకుపచ్చ బీన్స్, బ్రస్సెల్స్ మొలకలు, అవకాడోస్, ఆస్పరాగస్, స్పినాచ్, కాలే వంటి ముదురు ఆకుపచ్చ ఆకుకూరలు మరియు పండ్లు విటమిన్–%దీ%9 నిక్షేపాలలో అధికంగా ఉంటాయి. ఫోలేట్, వయస్సు సంబంధిత జ్ఞాపకశక్తి క్షీణత సమస్యను నివారించడానికి, ఏకాగ్రతతో పాటు, మొత్తం మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

# బొప్పాయి మిల్క్ షేక్ లో బెనిఫిట్స్ !



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): వేసవి కాలంలో మనం అనేక రకరకాల మిల్క్ షేక్స్ తాగుతూ ఉంటాం. అయితే వాటి అన్నింటిలోకి మన శరీరానికి సరిపడా న్యూట్రీషియన్స్ అందివ్వడంలో బొప్పాయి మిల్క్ షేక్ కు మించింది లేదు అని అంటారు పోషకాహార నిపుణులు. ఒక గ్లాస్ బొప్పాయి మిల్క్ తాగడం వల్ల మన శరీరానికి అవసరం మరియు సరిపోయే విటమిన్స్ మరియు మినరల్స్ పుష్కలంగా అందుతాయి.విటమిన్ "ఏ", విటమిన్ "బీ", విటమిన్ "సీ", విటమిన్ "డీ"లు ఇందులో పుష్కలంగా ఉండటంతో తరచూ బొప్పాయిపండును ఆహారంగా తీసుకుంటుంటే శరీరానికి కావలసిన విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి అని డైటీషియన్స్ చెపుతున్నారు. ఇందులో పెప్సిన్ అనే పదార్థం ఉండటం వలన మన జీర్ణక్రియ సాఫీగా జరగడానికి కూడ బొప్పాయి ఎంతగానో సహకరిస్తుంది విటమిన్లు, తో పాటు ఖనిజాలు, ఫ్లేవొనాయిడ్లు, ఫొలేట్లు, పాంతోనిక్ ఆమ్లాలు, పీచు వంటి పోషకాలు బొప్పాయిపండులో పుష్కలంగా లభిస్తుంది.బొప్పాయి మరియు పాలు రెండింటి కాబినేషన్ లో తయారుచేసే, ఈ బొప్పాయి మిల్క్ లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇది బోన్స్ మరియు టీత్ ను స్ట్రాంగ్ అండ్ హెల్దీగా ఉంచుతుంది. మలబద్దకంతో బాధపడే వారికి పపాయ మిల్క్ బాగా సహాయపడుతుంది. అంతేకాదు మన జుట్టు పెరుగుటకు కూడ ఈ బొప్పాయి మిల్క్ షేక్ బాగా సహకరిస్తుంది. బొప్పాయి మిల్క్ లో విటమిన్ ఎ పుష్కలంగా ఉండటం వల్ల చర్మంలోని డెడ్ స్కిన్ సెల్స్ ను తొలగిస్తుంది.అంతే కాదు చర్మాన్ని కాంతివంతంగా ఉంచడంలో సహకరిస్తుంది ఇందులో ప్రోటీన్స్ అధికంగా ఉండుట వల్ల ఇది మన మజిల్ హెల్త్ కు మరియు మజిల్ రిపేర్ కు సహాయపడుతుంది.బొప్పాయ మిల్క్ శరీరానికి అవసరమ్యే స్ట్రెంగ్త్ ను మాత్రమే అందివ్వడం కాదు, మజిల్ టిష్యులను రీగ్రోత్ అయ్యేందుకు సహాయపడుతుంది. ఇందులో ప్రోటీన్స్ అధికంగా ఉండుట వల్ల ఇది మజిల్ హెల్త్ మరియు మజిల్ రిపేర్ కు సహాయపడుతుంది. క్యాన్సర్ తో బాధపడే వారిలో, ముఖ్యంగా కోలన్ క్యాన్సర్ తో బాధపడేవారు బొప్పాయ మిల్క్ ను తాగడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది ఇలా ఎన్నో ప్రయోజనాలు ఉన్న ఈ బొప్పాయి జ్యూస్ ను ఎంత తీసుకుంటే అంత మంచిది.

28-08-2021 శనివారం

నేటిధాత్రి

# ఆక్రమణతో నిండిపోయిన బంజరు

- ఎటు చూసినా పెద్ద పెద్ద కట్టడాలు, ఖాళీ స్థలాని కబ్జాహో చుట్టూ కాంపౌండ్.
- చూస్తుండగానే 174 ఎకరాల బీగుమి కాలగర్భంలో కలిసింది.
- బంజరు ఆక్రమణ అక్రమ కట్టడాలు అంతా కలెక్షన్ టీం పుణ్యమేనా..?
- అక్రమ కట్టడాలే కదా కూల్చివేయడం లో వెనుకడుగు ఎందుకు..? ప్రభుత్వ భూమే కదా కబ్జాకు గురైంది మరి ఎందుకు ఆలస్యం..!
- తెలిసే అక్రమ కట్టడాలు నిర్వహించారట వారికి ధైర్యం వచ్చింది అధికారులే నట అందుకే ఇప్పటివరకు నిశ్శబ్దం.
- అక్రమ కట్టడాలపై సహించేది లేదు 35 అక్రమ కట్టడాలను గుర్తించి నోటీసులు జారీ చేశాం పంచాయతీ కార్యదర్శి.
- వివరణకు అందుబాటులో రాణి జిల్లా పంచాయతీ అధికారి స్థానిక తాసిల్దార్.



**మహాదేవపూర్,నేటిధాత్రి:** ఎక్కడ చూసినా పన్నెండు పదహారు పిల్లర్ లా ఒకటి నుండి మూడు అంతస్తుల పెద్ద పెద్ద భవనాలు నిర్మించబడి ఉన్నాయి. అలాగే మూడు వందలకు పైగా భవనాలు ప్రస్తుతం నిర్మాణ దశలో కనిపిస్తున్నాయి. మరోవైపు ఎటు చూసినా నిర్మాణం చేపడుతున్న భవనాల మధ్య అలాగే నిర్మాణం చేయబడిన రెండు భవనాల మధ్య వెనుక భాగాలలో ఖాళీ స్థలం ఉంటుంది. కానీ ఆ స్థలానికి నాలుగు దిక్కుల సిమెంట్ పోల్స్ లు పాతిపెట్టి వాటి చుట్టూ ఇనుప తీగలు చుట్టి ఆ భూమిని కబ్జా చేసుకోవడం జరిగింది. ఇలా సర్వేనెంబర్ లో 174 ఎకరాల ప్రభుత్వ భూమి వంద ఎకరాలకు పైగా అక్రమ నిర్మాణాలు చేపట్టి మిగితా 74 ఎకరాలు నిర్మాణాలు చేపట్టకుండా కబ్జాకు పాల్పడి హద్దులను వేసుకోవడం జరిగింది. ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకొని హద్దులు వేసుకున్న భూములు ఒకవైపు అయితే ఆ భూముల పక్కనుండి అక్రమంగా నిర్మిస్తున్న విశాల భవనాలు ఇప్పటికే నిర్మించబడిన బహుళ అంతస్తుల భవనాలు నిర్మించి గ్రైనేట్ బండలు తో కళకళలాడుతూ ఇదిగో ప్రభుత్వ భూమిలో పంచాయతీ చట్టం లేదు మా దగ్గర ఇలాంటి కావడం లేదు కానీ నేను మూడు అంతస్తుల భవనం నిర్మించాను ఇదిగో చూడండి అంటూ ఆ భవనాల ను చూస్తున్న పేద ప్రజల మనసుల కు గాయమైతే ఉంటే మరోవైపు మండలం నుండి జిల్లా కలెక్టర్ వరకు ఈ భవనాలు మాకు ఏమి చేయలేరు అంటూ సవాళ్లు విసురుతున్న ట్టుగా ఉంది. ఈ తతంగమంతా భూపాలపల్లి జిల్లా లోని మహాదేవపూర్ మండల కేంద్రం నుండి వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారి లో ఇరువైపుల ఉన్న సర్వే నంబర్ 600 కు సంబంధించిన ప్రభుత్వ బంజరు భూమి 174 ఎకరాలు కలిగి ఉన్న ప్రభుత్వ భూమి అక్రమ కట్టడాలు ఆక్రమణకు గురై ప్రస్తుతం ప్రభుత్వ పథకానికి లేదా పేద ప్రజలకు ఒక ప్రభుత్వ కార్యాలయా నిర్మాణానికి గుంట భూమి లేకుండా ఆక్రమణలకు గురి కావడం యావత్ మండల ప్రజలను ఆశ్చర్యానికి గురి చేసింది.

## బంజరు ఆక్రమణ అక్రమబకట్టడాలు అంతా కలెక్షన్ టీం పుణ్యమేనా..?



సర్వేనెంబర్ 600 బంజర లోని ప్రభుత్వ భూమి లో అక్రమ నిర్మాణాలు ఆక్రమణ ఈ విషయంలో ప్రతిరోజు ఒక కొత్త సమాచారం ప్రజల్లో రావడం మండల మంతా చర్చలు కొనసాగడం మొదట్లో అక్రమ నిర్మాణాలను ఒక పిల్లలకు పదివేల రూపాయలు అందించడం జరిగింది అన్న గుసగుసలు రావడంతోపాటు అక్రమ నిర్మాణాలకు సంబంధించిన ఈ విషయంలో మండల కేంద్రంలో కొందరు వ్యక్తులు కలిసి ఒక టీమ్ గా ఏర్పడి ఎక్కడైతే అక్రమ కట్టడాలు నిర్వహిస్తున్నారు అక్కడికి వెళ్లి కట్టడాలకు సంబంధించిన ఈ విషయంలో రూపాలను తీసుకోవడం జరుగుతుందని అక్రమ కట్టడాలు నిర్వహించే వారితో పాటు మండల కేంద్రంలోని ప్రజల్లో పెద్ద మొత్తంలో చర్చలు జరుగుతున్నాయి కానీ ఈ కలెక్షన్ టీం రెవెన్యూ శాఖకు చెందిందా లేక గ్రామ పంచాయతీకి చెందిన వ్యక్తుల అన్న విషయం మాత్రం బయటికి రాలేదు. కానీ అధికారం మాత్రం అక్రమ కట్టడాలు నిర్మించిన వారు తమ కట్టడాలను కూల్చివేస్తామని భయంతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని చెప్పడం జరిగింది. కానీ ప్రజలు మాత్రం ఇప్పటికీ పిల్లర్ కు పదివేల రూపాయలు అక్రమ నిర్మాణాలు చేపట్టే క్రమంలోనే కలెక్షన్ టీం రావటం అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారి దగ్గర నుండి పెద్ద మొత్తంలో డబ్బులను ఆశించడం జరుగుతుందని మండల కేంద్రంలోని ప్రజలు ఇదే వాస్తవాలు అంటూ చెప్పుకోవడం జరుగుతుంది. ఇదిలా ఉండగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై పెద్ద మొత్తంలో అక్రమ కట్టడాలు ప్రభుత్వ భూమి అయినప్పటికీ దర్జాగా కబ్జా చేసుకోవడం ఇలాంటి విషయాలు ఇటు రెవెన్యూ శాఖకు అటు గ్రామపంచాయతీ అధికారులకు తెలియక పోవడం ఏమిటి 600 బంజర అంతా ఆక్రమణకు అక్రమకట్టడాల కు గురి కావడానికి కలెక్షన్ టీమ్ కీలక పాత్ర పోషించి వారి పుణ్యమే ఈరోజు పేదలకు ప్రభుత్వ పథకాలకు అవసరమయ్యే ప్రభుత్వ భూమి గుంట కూడా లేకపోవడం జరిగిందని మండల కేంద్రంలోని ప్రజలు చెప్పుకుంటూ ఆగ్రహానికి గురి అవుతున్నారు.

## అక్రమ కట్టడాలే కదా కూల్చివేయడం లో వెనుకడుగు ఎందుకు..? ప్రభుత్వ భూమే కదా కబ్జాకు గురైంది మరి ఎందుకు ఆలస్యం..!

జిల్లా పంచాయతీ కార్యాలయం నుండి ఇంజనీర్ ద్వారా ఆమోదం పొందిన మ్యాప్ తో కట్టలేదు ఈ భవనాలు, సర్వేనెంబర్ 600 టీ డీ సి ఎస్ లో దరఖాస్తు చేసుకొని భవన నిర్మాణానికి దరఖాస్తు చేసుకోలేదు, అలాగే ఈ పంచాయతీలో వీరికి అర్హతే లేదు, కానీ బహుళ అంతస్తుల భవనాలను నిర్మించుకొని పలువురు నిర్మాణాలను చేపట్టడం జరుగుతుంది. ఈ భవనాలు అక్రమ భవనాలు కాకపోతే మరేమిటి అధికారులకు బోనాల కు సంబంధించిన నిర్మాణ ప్రక్రియ తెలిసిందే కదా 600 బంజరు లో కట్టిన భవనాలు అన్నీ అక్రమ నిర్మాణాలు ఏ కదా అక్రమ నిర్మాణాలను పంచాయతీ చట్టం లో కూల్చివేయాలని స్పష్టంగా తెలియజేయడం జరిగినప్పటికీ గ్రామ పంచాయతీ రెవెన్యూ అధికారుల లో చలనం ఎందుకు రావడం లేదనేది ఒక ప్రశ్నగా మారిపోయింది. అక్రమ నిర్మాణం చేపట్టిన భవనాల ఇరువైపులా దర్జాగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకొని సిమెంట్ స్తంభాలు భూమి చుట్టూ పాతి భూమిని ఆక్రమించుకుని అప్పటికీ రెవెన్యూ శాఖ ఇప్పటివరకు వాటిపై దృష్టి పెట్టకపోవడం వెనుక ఉన్న రహస్యం ఏమిటో ప్రజలకు అర్థం కావడం లేదు.

## తెలిసే అక్రమ కట్టడాలు నిర్వహించారట వారికి ధైర్యం వచ్చింది అధికారులే నట అందుకే ఇప్పటివరకు నిశ్శబ్దం.

మండల కేంద్రంలోని వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా నిర్మించిన అక్రమ కట్టడాలు అలాగే ప్రభుత్వ ఖాళీ స్థలము పెద్ద మొత్తంలో ఆక్రమించిన అక్రమార్కులకు ఎన్ని రాతలు రాసినా ఒరిగేది ఏమీ ఉండదట మండల కేంద్రం తో పాటు జిల్లా వ్యాప్తంగా 600 బంజరు భూమి పెద్ద మొత్తాల ఆక్రమణకు గురవుతుందని పలు సాక్ష్యాలతో కథనాలు ప్రచురించిన అప్పటికీ అక్రమార్కులు మాత్రం అక్షరాలతో తమకేమీ ఒరగదని పట్టపగలు ప్రధాన రహదారిలో బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టినప్పటికీ ఎవరు కూడా మాకు ఏమీ అనలేదు ఈ రాతలు మాకు ఏమీ చేయలేవు ఎందుకంటే ఒకవైపు గ్రామపంచాయతీ మరోవైపు రెవెన్యూ శాఖ మా గుప్పిట్లో ఉందని వారి ధైర్యంతోనే ఇంత పెద్ద మొత్తంలో కట్టడాలను నిర్వహించడం జరిగింది మరికొద్ది రోజుల్లో భవనాలు పూర్తి చేశాక మాకు అడిగేవాడే దిక్కు లేదని మండల కేంద్రంలోని పలు ప్రదేశాల్లో అక్రమార్కులు మరి కావాలని చెప్పుకుంటూ తిరగడం ఎంతో ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

## అక్రమ కట్టడాలపై సహించేది లేదు 35 అక్రమ కట్టడాలను గుర్తించి నోటీసులు జారీ చేశాం పంచాయతీ కార్యదర్శి.

మండల కేంద్రంలో అక్రమ కట్టడాలపై గ్రామ పంచాయతీ ద్వారా తీసుకుంటున్న చర్యలపై నేటిదాత్రి గ్రామపంచాయతీ రవీందర్ వివరణ కోరగా మండల కేంద్రంలోని 600 బంజరు భూమిలో అక్రమంగా నిర్మించిన కట్టడాలపై చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేసేది లేదని అక్రమ కట్టడాలను గుర్తించి ఇప్పటికే 35 మందికి నోటీసులు జారీ చేయడం జరిగిందని అక్రమ కట్టడాలను గుర్తించే క్రమంలో ఉన్నావని ఇతర ఉన్నత అధికారుల ఆదేశాలనుసారం పలు కార్యక్రమంలో హాజరు కావడం వలన నోటీసులు అందించడంలో కాస్త జాప్యం అవుతోందని కానీ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోక తప్పదని రాబోయే రెండు మూడు రోజుల్లో అక్రమ కట్టడాలు నిర్మించిన ప్రతి ఒక్కరికి నోటీసులు అందించి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పంచాయతీ సెక్రటరీ రవీందర్ అన్నారు.

## వివరణకు అందుబాటులో రాణి జిల్లా పంచాయతీ అధికారి స్థానిక తాసిల్దార్.

మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి లో జరుగుతున్న అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవడంలో గ్రామ పంచాయతీ మరియు రెవెన్యూ శాఖ జాప్యం ఎలాంటి అనుమతులు లేకుండానే బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడం వాటిపై చర్యలు తీసుకొని అక్రమ భవనాలను కూల్చి వేయకుండా జాప్యం జరగడం వలన పంచాయతీ కి సంబంధించిన జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత నేటి ధాత్రి వివరణ కొరకు సంప్రదించగా జిల్లా పంచాయతీ అధికారి అందుబాటులోకి రాకపోవడం జరిగింది. వారం రోజులు గడిచినప్పటికీ రెవెన్యూ శాఖ నుండి ఏలాంటి నోటీసులు జారీ చేయకపోవడం పై స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ కు సంప్రదించగా అందుబాటులోకి రాకపోవడం జరిగింది.

# అవినీతి పాలన అంతమే ప్రజా సంగ్రామ యాత్ర లక్ష్యం



కొడకండ్ల : (జనగామ) నేటిధాత్రి , కుటుంబ, నియంతృత్వ అవినీతి పాలన అంతమొందించటమే బండి సంజయ్ నిర్వహించే ప్రజా సంగ్రామ యాత్ర లక్ష్యం అని బిజెపి రాష్ట్ర నాయకుడు సుంకరనేని కోటేశ్వర్ అన్నారు.కొడకండ్ల మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు పులిగిల్ల ఉపేందర్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అయన మాట్లాడారు. నియంత పాలన నుంచి విముక్తి పొందాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని, వారి కష్టాలు బాధలు ఇబ్బందులను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వారి కన్నీళ్లు తుడచటానికి బీజేపీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇవ్వడానికే ఈనెల 28న పాదయాత్ర చేపడుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ అవినీతి పాలన, కుటుంబ పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగి వేశారని, ఈసారి బీజేపీకి పట్టం కట్టాలని నిశ్చిత అభిప్రాయానికి వచ్చారని అన్నారు. 2023 లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోడేపల్లి సోమన్న,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ముంజల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ననుబాల వెంకన్న,మండల కార్యదర్శి మందపురి హరిబాబు,మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కోట బయన్న,రమేష్,బీజేయం జిల్లా కార్యదర్శి బండరీ హరిక్రిష్ణ మండల నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు ఆర్థిక భరోసా సీఎంఆర్ఎఫ్



**కొల్లాపూర్,నేటిధాత్రి:** మున్సిపాలిటి పరిధిలో 18 మంది బాధితులకు రూ.. 5,91,500లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి అనంతర ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న అభాగ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని ,నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడయ్యారని అన్నారు.ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం బాధిత కుటుంబాలకు సీఎం అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను కాపాడేందుకు ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ నుంచి చికిత్స కోసం ఆర్థిక సాయం అందజేస్తున్నదని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. ప్రమాదవశాత్తూ గాయపడిన వారు కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ చికిత్స చేయించుకునేందుకు ప్రభుత్వం సహకరిస్తోందని అన్నారు.పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సీఎంఆర్ ఎఫ్ చెక్కులను అందజేస్తోందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారితో పాటు ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన గండ్ర జ్యోతి



**శాయంపేట,నేటిధాత్రి:** శాయంపేట మండలంలో ఇటీవల మృతి చెందిన గట్టు సతీష్, ఆకునూరి రజిత, నూకలమర్రి బిక్షపతి కుటుంబాలను పరామర్శించిన వరంగల్ జెడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి. శాయంపేట మాజీ ఉప సర్పంచ్ కబడ్డీకుస్తీ జోడో ఉత్తమ ఆటగాడిగా పేరుపొందిన గట్టు సతీష్ ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని గండ్ర జ్యోతి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నేరేడుపల్లి గ్రామానికి చెందిన ఆకునూరి రజిత, నూకలమర్రి బిక్షపతి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలమృతి చెందగా బాధిత కుటుంబాలను శుక్రవారం జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి సందర్శించి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శలో ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమా శరత్, సర్పంచులు కందగట్ల రవి, అబ్బు ప్రకాష్ రెడ్డి, ఎంపీటీసీలుహొవావిలాల వేణుగోపాల ప్రసాద్, మాచర్ల మంగమ్మరవి, ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్, నాయకులు మారేపల్లి నందం, మోహన్ పాల్గొన్నారు.

# ప్రజల జీవితాలలో మార్పులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం

- అందరి భాగస్వామ్యంతోనే పట్టణాభివృద్ధి
- తాళ్లగడ్డ, శాంతి నగర్ కాలనీల్లో రూ.45 లక్షల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులకు శంకుస్థాపన

**మిర్యాలగూడ,నేటిధాత్రి:** పట్టణాల రూపురేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డ (2వ వార్డు), శాంతినగర్ కాలనీ( 28వ వార్డు)ల్లో రూ.45 లక్షల నిధుల చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులను భాస్కర్ రావు శుక్రవారం ప్రారంభించారు. పట్టణాభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో రూ.18కోట్ల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం పనులను చేపడుతున్నట్టు తెలిపారు. అంతేకాకుండా, 15వ ఆర్థిక సంఘం నుంచి మంజూరైన రూ.2కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణాలు, డ్రైనేజీ నిర్మాణ పనులను వేగవంతం చేసినట్టు చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలో 7వేల ఎల్ఈడీ వీధి దీపాలను అమర్చేందుకు నిధులు మంజూరు చేయించినట్టు తెలిపారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధి విషయంలో అస్మదీయులు...తస్మదీయులనే భేదాలు తమకు లేవని భాస్కర్ రావు పునరుద్ఘాటించారు. పట్టణ ప్రగతిలో భాగంగా అన్ని వార్డుల్లో సమస్యలను గుర్తించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. కరోనా కష్టకంలోనూ ప్రతినెలా గ్రామాల అభివృద్ధి కోసం రూ.339 కోట్లు, మున్సిపాలిటీలకు రూ.148 కోట్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయని కొనియాడారు. సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. పట్టణాల్లో మౌలిక వసతులను మెరుగుపర్చడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించాలనే ధృఢ సంకల్పంతో పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పట్టణ ప్రగతిలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో నాలాల పరిశుభ్రత, పొదలు,పిచ్చి మొక్కల తొలగింపు, విద్యుత్ దీపాల పర్యవేక్షణ, వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయుట,పార్కు పరిశుభ్రత, అక్రమ నిర్మాణాల తొలగింపు తదితర పనులను మున్సిపల్ అధికారులు నిరంతర ప్రక్రియగా భావించి నిర్వహించాలని సూచించారు. వార్డు కౌన్సిలర్లు,వార్డు ఇంఛార్జీలు తమ వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే బాధ్యతాయుతంగా పరిష్కరించాలని అన్నారు. గతంలో నిర్వహించిన పట్టణ ప్రగతిలో భాగంగా పెండింగ్ లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. వానాకాలం లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి పెట్టాలని అన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నదని అన్నారు. జిల్లా మంత్రికి రూ. 2కోట్లు,కలెక్టర్ కు కోటి రూపాయలు, జిల్లా మంత్రి అంగీకారం మేరకు సీడీఎఫ్ (నియోజకవర్గ అభివృద్ధి నిధి) నుంచి ఖర్చు చేసేందుకు ఎమ్మెల్సీ,ఎమ్మెల్సీలకు ప్రభుత్వం అధికారాలు మం జూరు చేసిందన్నారు. ప్రజా సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తి లేదన్నారు.



ప్రభుత్వం నుంచి నిధుల మంజూరు కోసం వేచి చూడకుండా పట్టణ ప్రగతిలో భాగంగా అసంపూర్తి పనులను త్వరగా పూర్తి చేసేందుకు సీడీఎఫ్ నిధులు ఉపకరిస్తాయని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామని భాస్కర్ రావు అన్నారు. రెండేండ్లలో రూ.766కోట్ల 12లక్షల నిధులతో అభివృద్ధి పనులను చేపట్టామని అన్నారు. డీఎంఎఫ్టీ ద్వారా మున్సిపాలిటీల్లో చెత్త,చెదారం సేకరణ కోసం కోటి 67 లక్షల రూపాయలతో ట్రాక్టర్లు, ఆటోలు, జేసీబీ కొనుగోలు చేసి పట్టణ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. పట్టణంలో పే అండ్ యూజ్ విధానం ద్వారా రూ.72 లక్షల వ్యయంతో ఆరు పబ్లిక్ టాయిలెట్లను నిర్మించామని చెప్పారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇండ్లకు స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తో చర్చించి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను మంజూరు చేయించానని అన్నారు. అహ్లాదాన్ని పంచే మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం పూర్తి చేయడానికి నిధులు సరిపడకపోతే అదనంగా రూ.6కోట్లు కేటాయించినట్టు తెలిపారు. స్థానిక సుందరయ్య పార్కులో సుందరీకరణ పనులు చేపట్టామని చెప్పారు. మిర్యాలగూడ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీల జాబితాలో చేర్చేందుకు ప్రజల సహకారం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, కౌన్సిలర్లు బాసాని అలివేలు గిరి, పునాటి లక్ష్మీనారాయణ, సాలెహా బేగం, ఖాదర్, వింజమ్ శ్రీధర్, శ్రీనివాస్, ఉదయ్ భాస్కర్, బంటు రమేష్, వెంకన్న గౌడ్, సైదులు, గోవింద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999